PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 07.06.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 01 పేజీలు : 16, వెల : ₹ 4

# లాయర్

www.lawyerteluguweekly.com

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

## మీ సేవలో ముప్పైరెండేళ్ళు...

32 వసంతాల విజయప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 33వ యేట అడుగుపెట్టింది నెల్లూరీయుల ప్రియపుత్రిక మా(మీ) 'లాయర్' వారపత్రిక. నెల్లూరీయుల ఎనలేని ప్రేమకు ఇది నిదర్శనం. స్థానిక పత్రికల పట్ల వారికున్న ఆదరణ అప్యాయతలకు ఇది అక్షర సాక్ష్యం.

నిష్పక్షపాత వార్తా వీచికగా, నిర్భయమైన కథనాలకు అక్షర వేదికగా, సమాజశ్రేయస్సు కోసం నిత్యం పరితపించే సాహితీ దీపికగా, నిరంతరం ప్రజల హృదయస్పందనగా నిలుస్తున్న వార్తా వాహికగా, పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న స్థానిక పత్రికగా "లాయర్" ముప్పైరెండేళ్లగా అందరినీ అలరిస్తోంది.

సమాజంలో కీలకపాత్ర పోషించే నాలుగు రంగాలలో అత్యంత ప్రధానమైనది మీడియా. నాలుగు స్తంభాలలో మూలస్తంభంలాంటిది సమాచార వ్యవస్థ ఈరోజు ఆ వ్యవస్థ వింత పోకడలను అవలంబిస్తోంది. క్షణక్షణం తామే ముందుండాలన్న ఆతృతతో నిరాధారమైన వార్తలతో ఎలక్ట్రానిక్ మీడియా అపఖ్యాతి పాలౌతోంది. ఇక పత్రికల విషయానికొస్తే ఎవరికి వారే ఓ పార్టీకి అంకితమైపోయి స్వప్రయోజనాల కోసం ఆయా పార్టీల కరపత్రాలుగా తమ పత్రికలను మార్చుకుంటున్నాయి. రాజకీయపార్టీలు సైతం సొంత ఛానళ్ళను, పత్రికలను స్థాపించుకుని తమ వార్తలను తమకు కావలసిన విధంగా ముద్రించుకుని చూపించుకునే ఆచారాన్ని ఆచరణలోకి తెచ్చాయి.

దిగ్గజాల్లాంటి దినపత్రికలు, కోట్లకు పడగలెత్తిన వార్తా ఛానళ్ళు వాటికవే పోటీపడుతున్న తరుణంలో వాటి మధ్య చలిచీమల్లాంటి చిన్నపత్రికలు బిక్కుబిక్కు మంటూ మనుగడ సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పత్రిక వ్యవస్థాపకులు కీ.శే. తుంగా రాజగోపాలరెడ్డి గారు నేర్పించిన నైతిక విలువలు పాటిస్తూ ఆయన ఆశయసాధన కోసం తనదైన పోకడను ఎక్కడా ఎన్నడూ విడవకుండా ముందుకు సాగుతోంది మా(మీ) లాయర్. ఇంటర్నెట్ ఎడిషన్ ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపుని పొంది ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు ఆటా(అమెరికన్ తెలుగు అసోసియేషన్), నాటా(నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్)ల ద్వారా ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలని ఒకే యేడాది అందుకున్న ఘనత "లాయర్"ది.

పదులకొద్దీ ఛానళ్లూ వాటికి ధీటుగా దినపత్రికలూ వీటన్నిటి మధ్య మొక్కవోని ఆత్మస్థైర్యంతో అప్రతిహతంగా ముందుకు సాగుతోంది మా(మీ) లాయర్. ఎప్పటికప్పుడు కొత్త హంగులు దిద్దుకుంటూ, రోజురోజుకీ పెరుగుతున్న ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఆప్తుల అండతో ఆత్మీయుల దన్నుతో "లాయర్"ను అక్కున చేర్చుకున్న ఆత్మబంధువుల ఆశీస్సులతో ఆకాశమే హద్దుగా తన ప్రగతికి బాటలు వేసుకుంటోంది.

'లాయర్'ది ప్రజల పక్షం. జనవాణిని వినిపించడమే 'లాయర్' లక్ష్యం. ఆత్మీయుల చప్పట్లు, విమర్శకుల చివాట్లే 'లాయర్'కి స్ఫూర్తి, కీర్తి. మా యీ సుదీర్ఘ ప్రయాణంలో మీ వెంట మేమున్నాం అంటూ మమ్మల్ని దీవిస్తున్న మహానుభావులెందరో వున్నారు. అందరికీ ఈ శుభ సమయాన మా కృతజ్ఞతాపూర్వక నమస్సుమాంజలులు. మీ సేవలో మీ ఆశయసాధనలో మీ ఆలోచనల ఆచరణలో పునరంకిత మౌతామని మరోసారి ప్రతిన బూనుతున్నాం.

సం/-

• కిరణ్ డౌన్ డౌన్...

# కాంగ్రెస్‌కి కౌంట్‌డౌన్..!



> డి.ఎల్ బర్తరఫ్‌తో మండుతున్న అసమ్మతి వర్గం

> చిరును ముందు పెట్టి అధిష్టానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం

*దివంగత మహానేత వై.యస్. వున్నప్పుడు కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి... నాయకులు, కార్యకర్తలతో నిండుగా కళకళలాడింది. బయట పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వచ్చేవాళ్లు తప్పితే కాంగ్రెస్ నుండి బయటకెళ్లే వాళ్లు వుండేవాళ్లు కాదు. కాంగ్రెస్‌కు ప్రత్యర్థులుగా వున్నోళ్లను సైతం వై.యస్. తన నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేర్చాడు.*

మరి వై.యస్. మరణించాక నేటి కాంగ్రెస్ పరిస్థితి... జగన్ పార్టీలోకి చాలామంది వెళ్లిపోయారు. పాతికమంది దాకా ఎమ్మెల్యేలు దూరమయ్యారు. కార్యకర్తలు ఎక్కువసంఖ్యలో పార్టీని వదిలి పరారయ్యారు. అవినీతి ఆరోపణలమీద ముగ్గురు మంత్రులు రాజీనామా చేసారు. అరకొర మిగిలి కాంగ్రెస్‌పార్టీనే పట్టుకుని వేలాడుతున్న వారిని పార్టీ నుండి బయటకు పంపేందుకు ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి తనవంతు కృషి చేస్తున్నారు. ఈ పరంపరలోనే మంత్రివర్గం నుండి డి.ఎల్.రవీంద్రరెడ్డి బర్తరఫ్ జరిగింది. కాంగ్రెస్‌లో ఇది పెద్ద గందరగోళానికి దారితీసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో డి.ఎల్.రవీంద్రరెడ్డి బర్తరఫ్ అంత అవసరమా? అనేది ప్రశ్న? డి.ఎల్. మీద అవినీతి ఆరోపణలు, లేదా ఆయన నిర్వహిస్తున్న శాఖలో కుంభకోణాలు జరిగి వుంటే ఇంత సీన్ చేయవచ్చు. కేవలం ముఖ్యమంత్రిని, ఆయన పనితీరును విమర్శించినందుకే డి.ఎల్ బర్తరఫ్ జరిగింది. దీనికంటే ముందే కిరణ్ పనితీరును నిరశిస్తూ డి.ఎల్ తన మంత్రి పదవికి రాజీనామా లేఖ ఇచ్చారు. ఆయనను పక్కన పెట్టాలనుకుంటే అప్పుడే రాజీనామాను ఆమోదించేసి వుంటే పోయేది. కాని రాజీనామాను అక్కడే వుంచేసి, అధిష్టానం అనుమతితో ప్రత్యేకంగా డి.ఎల్.ను బర్తరఫ్ చేయడానికి ప్రధానకారణం కిరణ్ తన వ్యతిరేక వర్గాన్ని హెచ్చరించడమే. తనను ఎదిరిస్తే ఎంతకైనా తెగిస్తాననే సిగ్నల్స్‌ని కిరణ్ తన మంత్రివర్గ సహచరులకు పంపించాడు.

ఈమధ్యకాలంలో సీఎంను మారుస్తారనే వూహాగానాలకు తెరపడింది. ఇక ఎన్నికల దాకా కిరణ్ కుర్చీకి ఎసరు రాకపోవచ్చు. కిరణ్‌కు వ్యతిరేకంగా వున్న అసమ్మతి వర్గం నేతలు ఆయనకు వ్యతిరేకంగా తమ పోరాటం ఆపలేదు. కిరణ్‌కు వ్యతిరేకంగా (మిగతా 6వ పేజీలో)

## బానిసలుగా మారుతున్న...

# బడాసాబ్‌లు







కాంగ్రెస్‌పార్టీ సముద్రంలాంటిది. ఇందులో సొరచేపలుంటాయి... పిల్ల చేపలుంటాయి. అయితే ఎవరికైనా ఒకటే ఫీలింగ్. ఈ పార్టీలో మేం కింగ్‌లం. మేం లేకుంటే ఈ పార్టీ ఏమై పోయి వుండేదో... గట్టిగా నాలుగు ఓట్లు తేలేని నాయకుడు కూడా ఈ ఫీలింగ్‌తో వుంటుంటాడు.

అడవిలో తిరిగే పులిని జూలో పెడితే ఎలా వుంటుందో... కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం వున్న నాయకులు ప్రాంతీయపార్టీలలోకి వెళితే అలాగే వుంటుంది. ప్రాంతీయపార్టీలలో వుండి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నాయకులు హ్యాపీగా ఉండగలరుగాని, కాంగ్రెస్ నుండి ప్రాంతీయపార్టీల్లోకి పోయిన నాయకుల ముఖాలలో ఆనందం అనేది ఆవగింజంత కూడా కనిపించదు.

ఈమధ్యనే తెలంగాణ కాంగ్రెస్ నేతలు కేశవరావు, ఎంపీలు మందా జగన్నాథం, వివేక్‌లు కాంగ్రెస్‌ను వదిలి టీఆర్ఎస్‌లో చేరారు. అంటే కాంగ్రెస్‌లో బడాసాబ్‌ల మాదిరిగా బ్రతుకుతున్న వీళ్లు ఇక కేసీఆర్ వద్ద బానిసలుగా పనిచేయాలి. కాంగ్రెస్‌పార్టీ వీరికి చేయాల్సిన దానికంటే ఎక్కువే చేసింది. కేశవరావును పీసీసీ

(మిగతా 6వ పేజీలో)



స్థానిక ఎన్నికల సంగ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా వూపడంతో గ్రామాలలో ఎన్నికల వూపు మొదలైంది. 2009 అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రామాలలో ఇంతవరకు ఎలాంటి ఎన్నికలు లేవు.

- వరుసగా వస్తున్న ఎన్నికలు
- గ్రామాలలో మొదలైన సందడి
- 'సహకారం'లాగే మ్యాచ్ ఫిక్సింగ్‌లు
- ఒకటి మీకు, ఒకటి మాకు దామాషాగా పోటీ

# గ్రామాల్లో ఎన్నికల జాతర

పంచాయితీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఎప్పుడో కాలందీరి ఖాళీగా కూర్చోవడం తెలిసిందే! పట్టణాలు, నగరాలలో సైతం కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఛైర్మెన్‌లు, మేయర్లు పదవీకాలం పూర్తై గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుని వున్నారు. పంచాయితీలు, మండలాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లు ఇంత కాలం ఇన్‌ఛార్జ్‌ల పాలనలో నడిచాయి. ఇటీవల జరిగిన సహకార ఎన్నికలు తప్పితే గ్రామాలలో నాలుగేళ్లుగా ఎన్నికలనేవి లేకుండాపోయాయి. ఆ సహకార ఎన్నికలు కూడా కొందరికి పరిమితం కావడం తెలిసిందే! అసలైన ఎన్నికల ఉత్కంఠను పంచాయితీ ఎన్నికలలోనే చూడగలం. గ్రామస్థాయిలో ప్రధాని కంటే పవర్‌ఫుల్ పోస్టు సర్పంచ్. పంచాయితీ పోరు చాలా తీవ్రంగా వుంటుంది. పార్టీల మధ్యకంటే వ్యక్తులు, వర్గాల మధ్య పంచాయితీ ఎన్నికలు నడుస్తుంటాయి. అధికారులు ఇప్పటికే జిల్లాను యూనిట్‌గా తీసుకుని పంచాయితీల రిజర్వేషన్‌లను ఖరారు చేసే పనిలో పడ్డారు. వాళ్ల పనిలో వాళ్లుంటే గ్రామాలలో నాయకులు అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు పడుతున్నారు.

కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు మొన్నటి సహకార ఎన్నికలలో అవలంబించిన మ్యాచ్‌ఫిక్సింగ్ పాలసీనే రేపటి స్థానిక ఎన్నికలలోనూ అనుసరించబోతున్నాయి. గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు కలుస్తున్నాయి. మొన్న సహకార ఎన్నికలలో ఈ రెండు పార్టీలు కలిసే అభ్యర్థులను నిలబెట్టాయి. రేపు పంచాయితీ, జడ్పీ ఎన్నికలలోనూ అదే విధంగా చేయబోతున్నాయి. ముఖ్యంగా పంచాయితీలకు పార్టీ సింబల్ లేదు కాబట్టి మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం ఫలించే అవకాశముంది.

ఎన్నికలంటే డబ్బుతో, మద్యంతో జాతరే! ఈసారి ఓటుకు రేటు వెయ్యి పలకడం ఖాయం. ఈసారి మేజర్ పంచాయితీలలో ఒక్కో అభ్యర్థి ఖర్చు 50లక్షల నుండి కోటిరూపాయల దాకా వెళ్లే అవకాశముంది. మైనర్ పంచాయితీలలోనూ పాతికలక్షల దాకా ఖర్చు తప్పదు. ఎన్నికలు అంత ఖరీదైపోయాయి మరి.

## ఎన్నికలొస్తున్నాయి...
## కలుస్తారా... కలహాలేనా?



ఏ పార్టీలో లేనన్ని వర్గవిభేదాలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వున్నాయి. జిల్లాలో పార్టీని గబ్బు పట్టించడానికి, నామరూపాలు లేకుండా తుడిచిపెట్టడానికి ఓ వర్గం విశేష కృషి చేస్తానే వుంది. ఈ వర్గానికి చెందిన నాయకులు మేము లేకపోతే ఈ జిల్లాలో వైకాపా తుడిచిపెట్టుకుపోతుందని దాంబికాలు పలుకుతున్నారు. కాని పార్టీలో కార్యకర్తలు మాత్రం వారుంటే పార్టీ గబ్బుపట్టడం ఖాయమంటున్నారు. ఏదేమైనా పార్టీలో వర్గవిభేదాలు తారాస్థాయికి చేరాయన్నది నగ్నసత్యం.

ప్రజల్లో ఆదరణ వుండి కూడా మొన్నటి సహకార ఎన్నికలలో వైకాపా మంచి ఫలితాలను సాధించలేకపోయింది. ముఖ్యంగా వైకాపాలో జగన్ తర్వాత అంతటి నాయకులం అని చెప్పుకుంటున్న ముఖ్యనేతల సొంత మండలంలోనే వైకాపా అభ్యర్థులు గెలవలేకపోయారు. ఇక వరుసగా పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి. గ్రామాలలో పార్టీని పటిష్టం చేయడానికి ఈ ఎన్నికలు ప్రధాన వేదిక.

వైకాపాకు ప్రజల్లో ఆదరణ చాలా బాగుంది. పార్టీలో పరిస్థితులే బాగాలేవు. వర్గాలు ఎక్కువయ్యాయి. ఒకరికొకరు పొగపెట్టుకోవడం ఎక్కువైంది. జగన్ ఇమేజ్‌తో గెలుస్తామనే ఆశతో పంచాయితీ వార్డు మెంబర్‌గా పోటీచేసినా గెలవలేని వాళ్లు అసెంబ్లీ టిక్కెట్లు ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మొదట్నుండి పనిచేస్తున్నవాళ్లకు పొగబెట్టాలని చూసారు. జగన్ వద్ద వారి పప్పులుడకలేదు. మొదటి నుండి ఎవరినైతే అభ్యర్థులుగా భావిస్తున్నారో, ఎవరైతే ఆ నియోజకవర్గాలలో పనిచేసుకుంటూ పోతున్నారో వారినే సమన్వయకర్తలుగా పెట్టారు. దీంతో తాము సూచించిన వారికే టిక్కెట్లు అని విర్రవీగుతున్న వారి నోట్లో పచ్చి వెలక్కాయ పడింది. వైకాపాలో అంతర్గతపోరు ఇటీవలకాలంలో కన్వీనర్ పదవికి కాకాణి రాజీనామా చేయడం, మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఆయన అనుచరులను పార్టీ నుండి సస్పెండ్ చేయడం వంటివాటి వరకు వెళ్లాయి.

ఇదే వాతావరణంతో అసెంబ్లీ ఎన్నికలకు పోతే పార్టీకే ఎంతో కొంత నష్టం జరగడం ఖాయం. స్థానిక ఎన్నికల లోపే ఈ అంతర్గత విభేదాలను ఒక దారికి తెచ్చేలా పార్టీ ముఖ్యనాయకులు కృషి చేయాలి.



## 'దూకుడు' పెంచాడు

ఆరునెలల పాటు అనారోగ్యంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి హైదరాబాద్‌లో వుండిపోయాడు. ఆరోగ్యం కుదుటపడ్డాక ఇటీవలే నెల్లూరొచ్చాడు. ఆరోగ్యపరంగా ఇబ్బంది పడ్డాడు కదా... నెల్లూరొచ్చాక ఇంట్లో పడుకుని విశ్రాంతి తీసుకుంటాడులే అని చాలామంది భావించారు. కాని నెల్లూరొచ్చాక వివేకా గతంలో కంటే 'దూకుడు' పెంచాడు. తిరగడం ఎక్కువ చేశాడు.

అంతేనా... జగన్‌పై విమర్శల వాడిని, దాడిని ముమ్మరం చేసాడు. గతంలో కంటే ఎక్కువగా తిడుతున్నాడు. ఆరోగ్యం బాగాలేక వచ్చినవాడు కదలకుండా వుంటాడనుకుంటే, ఆయన నోట వస్తున్న విమర్శలు చూసి నోరెళ్లబెడుతున్నారు. వైకాపా నాయకులైతే వివేకా మీద తిరుగుదాడి మొదలుపెట్టారు. ఆయనను మెంటల్‌వివేకా అని ఒక వైకాపా నాయకుడంటే, ఆయనను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్చాలని రాష్ట్ర వైసిపి నాయకులు అంటున్నారు. మొత్తానికి వివేకా వచ్చాకే జిల్లా రాజకీయాలలో సందడి మొదలుకావడం విశేషం.




# Dr. SRK. SCHOOL

Magunta Layout, NELLORE - 524 003. Phone: 0861 - 2325199.

Parent's First Choice - విలువలతో కూడిన విద్యాసంస్థ

2013 - SSC పరీక్షా ఫలితాలు



SAKAMURI HARSHITHA
(H.T.No. 1317108012)
GPA 10/10
STATE RANKER



R. Surya 9.8/10
R.V.Gayathri 9.8/10
P.Dedeepya 9.8/10
S. Navya 9.8/10
M. Dhavanth 9.8/10
G. Sumadhura 9.8/10
A.V.S.Dheeraj Kumar 9.8/10
S.Divya 9.8/10

అత్యుత్తమ ఉపాధ్యాయులు - విద్యార్థుల మేలి కలయిక

| GPA | 9.7 | 9.5 | 9.3 | 9.2 | 9.0 | 8.8 | 8.7 | 8.5 | 8.3 | 8.2 | 8.0 | 7.8 | 7.7 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| No.of Students | 15 | 19 | 17 | 15 | 13 | 16 | 10 | 8 | 5 | 10 | 2 | 5 | 3 |

------ ప్రతి విద్యార్థి ప్రగతే మా లక్ష్యం ------

| Subject | TELUGU | HINDI | ENGLISH | MATHS | SCIENCE | SOCIAL |
|---|---|---|---|---|---|---|
| A1 | 48 | 25 | 03 | 128 | 78 | 74 |
| A2 | 78 | 73 | 35 | 31 | 51 | 53 |

Overall Results 98%

L.K.G. నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

School Reopens : 12th June

School Timings: 9-20 A.M. to 5-00 P.M.

Smt. M. Beulah Grace, B.Sc., B.Ed., Head Mistress

Sri P. Krishna Murthy, M.Com., Correspondent

# కల్యాణ వైభోగం...!

## విక్రమ్ శ్రీనివాస్‌రెడ్డి - శ్రీతి



నెల్లూరుజిల్లా ఈదగాలి వాస్తవ్యులు, డిసిసిబి మాజీచైర్మెన్ వేమారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి సోదరుడు వేమారెడ్డి రాజగోపాలరెడ్డి - సుధల కుమారుడు **విక్రమ్ శ్రీనివాస్‌రెడ్డి - శ్రీతి** (హైదరాబాద్ వాస్తవ్యులు జీడిపల్లి సత్యనారాయణరెడ్డి - మహితల కుమార్తె)ల పెళ్ళిసందడి మే31న హైదరాబాద్‌లోని యన్-కన్వెన్షన్‌లో జరిగింది. జూన్2వ తేదీన ఈదగాలిలో రిసెప్షన్ వేడుక కనులపండువగా జరిగింది. నూతనజంటకు 'లాయర్' శుభాశీస్సులు.

## సంజన - అఖిల్

నెల్లూరుజిల్లా వాస్తవ్యులు గునపాటి హరిశ్చంద్రారెడ్డి - శ్యామలమ్మల మనుమరాలు (కుమారుడి కుమార్తె) రెడ్డి ల్యాబ్స్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు డా॥ కె.అంజిరెడ్డి - సామ్రాజ్యంల మనుమరాలు (కుమార్తె కూతురు) ప్రస్తుత రెడ్డి ల్యాబ్స్ చైర్మెన్ జి.వి.ప్రసాద్, అనూరాధల కుమార్తె సంజన - అఖిల్ (ఆర్.వి.యస్.రామకృష్ణ-ఉషాబాలల కుమారుడు) కల్యాణమహోత్సవం మే31వతేదీ హైదరాబాద్ లోని తాజ్ ఫలక్‌నామా ప్యాలస్‌లో వైభవంగా జరిగింది. జూన్ 2వ తేదీ ఎన్-కన్వెన్షన్‌లో జరిగిన రిసెప్షన్ వేడుకలో పలువురు పారిశ్రామికవేత్తలు, రాజకీయ పెద్దలు, నెల్లూరు ప్రముఖులు పాల్గొని నవదంపతులను దీవించారు. సంజన - అఖిల్‌లకు 'లాయర్' శుభాకాంక్షలు.



నూతన దంపతులతో వరుని తల్లిదండ్రులు రామకృష్ణ - ఉషాబాల, వధువు అమ్మానాన్నలు జి.వి.ప్రసాద్ - అనూరాధలు



### మాగుంట లే అవుట్‌కు కొత్త ఆకర్షణ
## ఎస్‌విఆర్ ఎలక్ట్రానిక్ సిటి

నెల్లూరులో అత్యంత ఖరీదైన ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న మాగుంట లే అవుట్ మెయిన్‌రోడ్డులో ఎస్‌విఆర్ ఏజన్సీస్ వారు అత్యాధునికంగా రూపొందించిన ఎస్‌విఆర్ ఎలక్ట్రానిక్ సిటీ షోరూమ్‌ను ఈ నెల 2వ తేదీన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ ప్రారంభించారు. శ్రీ రంగనాథస్వామి దేవస్థానం మాజీచైర్మెన్ ప్రత్తి రవీంద్ర బాబు తొలిబోణీ చేసారు. నాణ్యత మన్నికకు కేరాఫ్ అడ్రస్ లాంటి సామ్‌సంగ్ కంపెనీ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఇక్కడ అమ్ముతారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు, స్థానికులు పెద్దసంఖ్యలో విచ్చేసి షోరూంను తిలకించారు. వచ్చిన అతిథులను షోరూం అధినేత ఎస్.వి.రమణయ్య, ఎస్.సురేష్‌లు ఆత్మీయంగా ఆహ్వానించారు.

## విశ్వసాయికి 22వ ర్యాంకు

ఎంసెట్-2013 ఫలితాల్లో మెడిసిన్ విభాగంలో నెల్లూరుజిల్లాకు చెందిన బాలికలదే పైచేయి అయింది. అత్యుత్తమ ర్యాంకులను సొంతం చేసుకున్నారు. విశ్వసాయి జూనియర్ కళాశాలకు చెందిన శ్రీ కావ్య రాష్ట్రస్థాయిలో 22వ ర్యాంకు సాధించింది. ఎంసెట్‌లో ఎప్పుడూ ర్యాంకులపంట పండించే జిల్లా విద్యార్థులు ఈసారి కొంత వెనుకబడ్డారు. ఆశించిన ర్యాంకులు రాకపోవడంతో పలు విద్యా సంస్థల నిర్వాహకులు ఢీలాపడ్డారు. ఈ ఏడాది మెడికల్ అడ్మిషన్లు నీట్ లేక ఎంసెట్ ఆధారంగా జరుగుతాయా అనే సందేహం చివరి వరకు విద్యార్థులను వెంటాడింది. మొత్తంమీద ఎంసెట్ మెడిసిన్ విభాగంలో తక్కువ ర్యాంకులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.


SSC-2013 No.1 10/10
A.P. లో A1 స్కూల్

ఎడ్యుకేషన్‌లో రివల్యూషన్... రిజల్ట్స్‌లో ఆల్వేస్ సెన్సేషన్...
స్కూల్ విద్యలో ఎవర్‌గ్రీన్ ఛాంపియన్...
రవీంద్రభారతి స్కూల్

SSC 2013 GPA


10/10 A. Sai Poojitha HT.NO. 1336109020


10/10 Akhila H.T.NO. 1337106058


10/10 Dasari Sri Sandhya H.T.NO-1318103336


10/10 Meduri Reddy Sushma H.T.No.1318123474


10/10 P. Abhiram H.T. No. 1317102352


10/10 P. Sreenija H.T.NO-1322140397


10/10 P. V. Bindu Bhargavi H.T. No. 1317102218


10/10 S. Pranay Reddy H.T. No. 1337107087


10/10 Sai Praveen H.T. No. 1318122100


10/10 T. Deepthi H.T. No. 1317101098


10/10 V.Ravi Kumar H.T. No. 1305100438

రవీంద్రభారతి విద్యార్థుల GPA మరియు సబ్జెక్టుల గ్రేడింగ్ పర్సంటేజ్


A1 & A2 గ్రేడ్ సాధించినవారు 52%
MATHS A1 86%
SCIENCE A1 72%

ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

అడ్మిషన్లు జరుగుచున్నవి, నర్సరీ నుండి 10వ తరగతి వరకు

RAVINDRA BHARATHI SCHOOLS : NELLORE : Fathekhanpet : Mbl.: 8096699522, Nawabpet : Mbl.: 8096810448, Vedayapalem : Mbl.: 8096952232, KAVALI: Mbl.: 8096699744, GUDUR : Mbl.: 8096810449, NAIDUPET : Mbl.: 8096810450, SULLURPET : Mbl.: 8096810451, ATMAKUR : Mbl.: 8096952246.RESIDENTIAL SCHOOL : NELLORE : Fathekhanpet : 8096609322 OLYMPIAD SCHOOLS : NELLORE : Fathekhanpet : Mbl.: 8096699504. Nawabpet : Mbl.: 8096952295. Vedayapalem : Mbl.: 8096922177

Ravindra Bharathi School
New Concept, Old Values.
Andhra Pradesh
www.rbschools.in




## హోంమంత్రి పదవి దళితులకు ఇవ్వండి

రాష్ట్ర మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరిస్తే హోంమంత్రిపదవిని దళిత వర్గానికి చెందిన ఉపముఖ్యమంత్రి దామోదర రాజనరసింహాకు ఇవ్వాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి విజ్ఞప్తిచేస్తున్నాము. 2004, 2009 అసెంబ్లీఎన్నికల్లో రాష్ట్రంలో రెండుసార్లు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దళిత ప్రజలంతా కాంగ్రెస్‌ను బలపరచారు. అందుచేత ఇక కేవలం ఒక సంవత్సరం పాలనాకాలం మిగిలివున్న ప్రస్తుత సందర్భంలో దళితులకు ఈ పదవిని ఇవ్వడం సముచితం.

ఎస్.బి.రావ్., కావలి.

## బాబు మాటలు నమ్మడం లేదు

తెలుగుదేశంపార్టీ ఈ రాష్ట్రానికి చక్కటి పాలన అందించింది. చంద్రబాబును అవినీతిపరుడన్నా జనం నమ్మరు. కాని ఇప్పటి పరిస్థితుల్లో జనం ఆయన నాయకత్వాన్ని నమ్మడం లేదు. సీనియర్లంతా తెలుగుదేశంను వదిలి వలసపోతున్నారు. బాబు కల్లబొల్లి మాటలు విడిచి పెట్టి తెలంగాణకు కట్టుబడి వుండాలి. ఏ విషయాన్నయినా నాన్చకుండా ఖరాఖండీగా చెప్పాలి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## కలసి ఉన్నా కలదు దుఃఖం!

కాంగ్రెస్, టీడీపీలు కుమ్మక్కయి 2014లో కలసి ఎన్నికల్లో పోటీ చేసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసి దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు కీలకశాఖలు పంచుకోవచ్చుననే కిరణ్, బాబుల గొంతెమ్మకోర్కెలు ఫలించవు. డిపాజిట్లు కోల్పోయి. తద్వారా వారికి కలదు 'కలసి ఉన్నా కలదు దుఃఖం'.

కురుగూరు రంగనాథం, నెల్లూరు.

## క్రికెట్ నాశనమైంది

ఐపిఎల్ వచ్చి క్రికెట్ క్రీడను నాశనం చేసింది. ఈ క్రీడను జూదంగా మార్చేసింది. స్టార్ క్రికెటర్లే మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడి మాఫియా డాన్‌లకు లొంబడి క్రికెట్ పరువు తీశారు.

జి.యస్.రెడ్డి, నెల్లూరు.

# 'ప్రభా'తం


భారతదేశ రాజకీయాలలో ఆత్మహత్యలు తప్పితే హత్యలనేవి వుండవు. కేంద్రంలోగాని, ఏదైనా రాష్ట్రంలోగాని అధికారంలో వున్న పార్టీ ఓడిపోయి ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది పాలక పార్టీ తప్పిదం వల్లేగాని, ప్రతిపక్షపార్టీ ఘనత కాదు. పళ్లూడగొట్టుకోవడానికి ఏ రాయి అయినా ఒకటే అని ప్రజలు నమ్మిన సిద్ధాంతం ఈ దేశంలో రాజకీయపార్టీలకు కూడా వర్తిస్తుంది. ఏ రాజకీయపార్టీకి అధికారం కట్టబెట్టినా ఒరిగేదేమీ వుండదని ప్రజలకు తెలుసు. కాబట్టే రొటేషన్ పద్ధతిలో ఆయా పార్టీలకు అధికారాన్ని కట్టబెడుతుంటారు.

ప్రభుత్వంలో వున్నప్పుడు అధికారపార్టీ వేసే తప్పటడుగులే ప్రతిపక్షాలకు వరాలవుతుంటాయి. ఇప్పుడు కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం అలాంటి వరాలనెన్నింటినో ప్రతిపక్ష ఎన్డీఏకు అందిస్తుంది. కాని ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఎన్డీఏ, ముఖ్యంగా అందులోని పెద్దపార్టీ బీజేపీ విఫలమవుతుంది. అంతర్గత విభేదాలతో ఆ పార్టీ పరిస్థితులను సద్వినియోగం చేసుకోలేకపోతుంది.

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం అసమర్థనిర్వాకంపై దేశ ప్రజలు విరక్తి చెందారు. రెండోసారి యూపిఏకు అధికారం కట్టబెట్టి తప్పు చేసామనుకుంటున్నారు. మూడోసారి యూపిఏను గద్దెనెక్కించడానికి ప్రజలు ఎంతమాత్రం సిద్ధంగా లేరు. దేశ చరిత్రలోనే అత్యంత అవినీతికర ప్రభుత్వమిది. ఈ నాలుగేళ్లలో జరిగినన్ని కుంభకోణాలు చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. నిజాయితీకి నిలువెత్తు రూపమైన ప్రధాని మన్మోహన్‌సింగ్ పాలనలోనే లక్షలాది కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగిపోయాయి. అవినీతి మంత్రులను తొలగించడం, జైళ్లలో పెట్టడం ఈ ప్రభుత్వంలోనే జరిగాయి. ద్రవ్యోల్బణం బాగా ముదిరిపోయింది. ఆర్థిక వృద్ధిరేటు గణనీయంగా పడిపోయింది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. శాంతిభద్రతల లోపం ఎప్పుడూ వుండేదే! ఇక విదేశాంగ విధానంలో సైతం ఈ ప్రభుత్వం దారుణంగా విఫలమవుతుంది. ముఖ్యంగా చైనా, పాకిస్థాన్ వంటి శత్రుదేశాల విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోతుంది. మరోపక్క దేశ రాజధాని ఢిల్లీ నగరంతో పాటు దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు ప్రభుత్వ వైఫల్యాలలో ఒక భాగంగా మారాయి.

యూపిఏను దించితే ఏ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలనేది ఇక్కడ ప్రశ్న? ప్రధాన ప్రతిపక్షంగా వుంది కాబట్టి కాస్త బీజేపీ వైపు మొగ్గు కనిపించడం ఖాయం. అయితే బీజేపీ వైపే ప్రజలు ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ! 1998, 1999లలో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అటల్ బిహారీ వాజ్‌పేయి ఇమేజ్ బీజేపీని అధికారంలోకి తేగలిగింది. ఆరోజు వాజ్‌పేయికి క్లీన్‌చిట్ వుంది. మతతత్వ పార్టీలో లౌకికవాదిగా ముద్రపడింది. కాబట్టే ఎక్కువసంఖ్యలో భాగస్వామ్య పక్షాలు కలిసివచ్చి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈరోజు ఏ సర్వేలు చూసినా దేశంలో ఎక్కువమంది ప్రజలు నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా కోరుకుంటున్నారనేది స్పష్టమవుతుంది. ప్రధానిరేస్‌లో కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీ కంటే కూడా ఆయన ఎన్నోరెట్లు ముందున్నాడు. కాని వాజ్‌పేయి లాగా మోడీకి పార్టీలో గాని, ఎన్డీఏ కూటమిలోగాని లైన్‌క్లియర్ కావడం లేదు. దీనికి కారణం గుజరాత్ అల్లర్లే! పరిపాలన, అభివృద్ధిలో నెంబర్‌వన్ ర్యాంకును తెచ్చుకున్న మోడీని గుజరాత్ అల్లర్లు ఇప్పటికీ వెన్నాడుతూనే వున్నాయి. ఎన్డీఏ కూటమిలో రెండో ప్రధానపార్టీ దళ్(యు) ప్రధానిగా మోడీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తుంది. మోడీని తప్ప బీజేపీ నుండి ఇంకెవరికైనా తాము మద్దతు పలుకుతామని స్పష్టం చేసింది. కూటమిలోనే కాదు పార్టీ లోనూ మోడీ ఇమేజ్‌ను చిన్నదిగా చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నరేంద్ర మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం ఆ పార్టీ అగ్రనేతలు ఎల్.కె.అద్వానీ, సుష్మాస్వరాజ్‌లకు సుతారం ఇష్టం లేదు. ప్రధాని రేసులో వీళ్లు కూడా వున్నారు. ఆరెస్సెస్‌తో పాటు బీజేపీలోని మెజార్టీ కార్యకర్తలు, నాయకులు మోడీనే ప్రధానిగా కోరుకుంటున్నారు. ఎన్నికలకు ముందే ప్రధాని అభ్యర్థిని ప్రకటించి బీజేపీ ప్రచారానికి పోవాల్సి వుంది. కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి రాహుల్‌గాంధీయే. ఇందులో సందేహం లేదు. రాహుల్‌ను ప్రధానిగా ప్రకటించినందు వల్ల కాంగ్రెస్‌కు అదనంగా ఒరిగేదేమీ లేదు. జరగాల్సిన నష్టం ఎలాగూ జరిగిపోతుంది.

నరేంద్రమోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే బీజేపీతో పాటు దాని మిత్రపక్షాలు లాభపడడం, సీట్లు పెంచుకోవడం ఖాయం. మోడీని ప్రధానిని చేయడానికి ఎన్డీఏలోని ఇతర పక్షాలు ఒప్పుకోకపోవచ్చు. అది ఎన్నికల తర్వాత సంగతి. కాని ఆయనను ప్రధానిగా ప్రకటిస్తే బీజేపీకి సీట్లు పెరగడం ఖాయం. దేశవ్యాప్తంగా కూడా ఈరోజు మోడీ ఆకర్షణ అంతగా పనిచేస్తుంది. ఈ విషయం తెలిసి కూడా బీజేపీ నాయకులు ఆయనను తెరమీదకు తెచ్చేందుకు సంశయిస్తున్నారంటే తమ నెత్తిమీద తామే మట్టి చల్లుకోవడమవుతుంది.



## అంతర్మథనం

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం చేజేతులా తెచ్చుకుంటున్న కష్టాలు ఎన్డీఏకు వరంలా మారాలి. కేంద్రప్రభుత్వ వైఫల్యాలే ఎన్డీఏకు ఆశా దీపాలు. కాని ఈ కూటమిలోని ప్రధాన పక్షమైన బీజేపీలో ప్రధానమంత్రి పదవి కేంద్రంగా రేగుతున్న విభేదాల వల్ల ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకునే పరిస్థితి కనపడడం లేదు.

# 'అంతర్'జాతీయం

- అల్లుడి బెట్టింగ్ వ్యవహారాలతో చిక్కుల్లోపడ్డ బిసిసిఐ అధ్యక్షుడు శ్రీనివాసన్ తాత్కాలికంగా పదవికి దూరంగా వుంటారు. తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలను జగ్‌మోహన్‌దాల్మియా స్వీకరించారు. ఆదివారం చెన్నైలో జరిగిన బిసిసిఐ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.
- రాబోయే ఎన్నికలలో తాను ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్‌పై పోటీ చేస్తానని ఆమ్‌ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. షీలాదీక్షిత్ సర్కార్‌ను ఓడించే సత్తా ఆమ్ ఆద్మీ పార్టీకే వుందన్నారు.
- మధ్యప్రదేశ్‌ను ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎంతో అభివృద్ధి చేసారని బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ అభిప్రాయపడ్డారు. నరేంద్ర మోడీ అభివృద్ధి చెందిన గుజరాత్‌ను ఇంకా అభివృద్ధి చేస్తే శివరాజ్‌సింగ్ చౌహాన్ జబ్బునపడ్డ మధ్యప్రదేశ్‌ను అభివృద్ధి చేసాడని గ్వాలియర్‌లో జరిగిన పార్టీ సమన్వయకర్తల సమావేశంలో చెప్పారు.
- రాజకీయాలలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ కేంద్ర సమాచార కమీషన్ కీలకతీర్పు వెలువరించింది. రాజకీయపార్టీలు కూడా ప్రజాసంస్థలేనని, సమాచారహక్కు చట్టం క్రింద అవి కూడా ప్రజలకు జవాబుదారీగా వుండాలని నిర్దేశించింది.
- ఈ నెల 3వ తేదీన చైనాలోని ఒలిన్ రాష్ట్రం దెహూయి నగరంలో ఓ కోళ్ల ఫారంలో జరిగిన అగ్నిప్రమాదంలో 119 మంది మృతి చెందగా 54మంది గాయపడ్డారు.
- భారత్‌కు యురేనియం అమ్మకంపై ఆశించినరీతిలోనే పురోగతి కనిపిస్తుందని ఆస్ట్రేలియా ప్రధాని జులియాగిలార్డ్ వెల్లడించారు. ఈ క్రమంలో రక్షణాత్మక చర్యల ఒప్పందానికి సంబంధించిన ద్వైపాక్షిక చర్చలు కొనసాగుతున్నాయన్నారు.
- భారత్, చైనా, పాకిస్థాన్‌లు ఏడాదికాలంగా తమ అణ్వాయుధ సంపత్తిని పెంచుకున్నాయని స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధక సంస్థ తన నివేదికలో వెల్లడించింది. ఆసియాలో బలహీనమైన శాంతియుత పరిస్థితులు వున్న తరుణంలో ఇది ప్రతికూలాంశమేనని ఆ నివేదిక వెల్లడించింది.
- రాష్ట్రపతిభవన్‌లో ఇటీవల ఆధునికీకరించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 4వ తేదీ ప్రారంభించారు.
- అణు కార్యక్రమాలకు స్వస్తి పలకాలని ఒత్తిడి చేస్తూ ఇరాన్‌పై అమెరికా మళ్ళీ ఆంక్షలు విధించింది. ఇరాన్ కరెన్సీ రియాల్ కొనుగోలుకు లేదా విక్రయానికి సౌకర్యం కల్పించే విదేశీ ఆర్థిక సంస్థలపై చర్యలుంటాయని అమెరికా అధ్యక్షుడు ఒబామా హెచ్చరించారు.

# వార్త వ్యాఖ్య

వార్త :- డీఎల్ బర్తరఫ్. - కేబినెట్ నుండి తొలగించిన సీఎం.
వ్యాఖ్య :- *ఈ కేబినెట్‌లో వున్నా ఒకటే లేకున్నా ఒకటేలే!*

వార్త :- జైల్లో దత్‌కు రోజుకూలీ రూ.25!
వ్యాఖ్య :- *జైలులో సినిమా షూటింగ్‌లకు అనుమతిస్తే లక్షల్లో సంపాదించొచ్చుగా!*

వార్త :- మళ్లీ నిరవధిక దీక్ష చేస్తా. - అన్నాహజారే.
వ్యాఖ్య :- *కొత్త తరహా ఉద్యమం గురించి ఆలోచించకూడదు.*

వార్త :- ఆనం వివేకానందరెడ్డిని పిచ్చాసుపత్రిలో చేర్చాలి. - వైయస్సార్సీపీ.
వ్యాఖ్య :- *ఆయనకు ఆరోగ్యం బాగాలేదు... దానికి సంబంధించిన ఆసుపత్రిలో చేర్పండి ఖర్చు కలిసొస్తుంది.*

వార్త :- కాంగ్రెస్‌ను నమ్మొద్దు. - కేకే.
వ్యాఖ్య :- *తిన్నింటివాసాలు లెక్కపెట్టడమంటే ఇదే!*

వార్త :- కేంద్రంలో అధికారం మాదే. - బీజేపీ నేత వెంకయ్య.
వ్యాఖ్య :- *ముందు పార్టీని చక్కదిద్దుకోండి... అధికారం గురించి తర్వాత కలలు కందురు!*

వార్త :- బర్తరఫ్‌పై బాధ లేదు. - డి.ఎల్.
వ్యాఖ్య :- *ఇంకా హ్యాపీగా వున్నానంటారా?*

వార్త :- తెలంగాణ కోసం దేనికైనా సై. - బీజేపీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్.
వ్యాఖ్య :- *విడగొట్టాలంటే ఎంత హుషారో...!*

వార్త :- దద్దమ్మా... అసమర్థుడు కిరణ్. - కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న.
వ్యాఖ్య :- *చంద్రబాబును వదిలేసి కిరణ్‌ను తగులుకున్నారా?*

వార్త :- ఆదాయం కోసం మద్యం తాగిస్తారా? - మద్య నియంత్రణ కమిటీ సదస్సులో చంద్రబాబు.
వ్యాఖ్య :- *మరి ముఖ్యమంత్రి అయ్యాక మీరు మొదట చేసిన పని అదే కదా!*

వార్త :- అసెంబ్లీ సమావేశాలకు భారీ బందోబస్తు. - స్పీకర్ ఆదేశం.
వ్యాఖ్య :- *అసెంబ్లీ హాల్ లోపలనా?*

వార్త :- తెలంగాణ చిన్నవిషయం కాదు. - కేంద్రమంత్రి ఆజాద్.
వ్యాఖ్య :- *అందుకేనా ఎక్కువకాలం నాన్చుతున్నారు!*

వార్త :- ముఖ్యమంత్రులంటే రబ్బరు స్టాంపులా? - కేంద్రంపై జయ ధ్వజం.
వ్యాఖ్య :- *ప్రధానమంత్రి కోణంలోనే మిమ్మల్నీ చూస్తున్నట్లున్నారు.*

PDF Compressor Free Version






• పోలీసు-ప్రెస్ స్టిక్కర్ల వాహనాలపై

# పోలీసు పంజా

నెల్లూరు నగరంలో కొత్త ఫ్యాషన్ మొదలయ్యింది. వాహనదారులు తమ వాహనాలపై పోలీసు, ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకుని ఆశాఖలకు సంబంధించిన వాళ్ళు కాకపోయినా అవి వేసుకుంటే పోలీసులు ఎక్కడా ఆపరని, రిజిస్ట్రేషన్ పత్రాలు, లైసెన్స్‌లు అడగరనే ధీమాతో విచ్చలవిడిగా తిరుగుతున్నారు. కొంతకాలం క్రితం జిల్లా ఎస్పీ బివి రమణకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులుచేసి పోలీసు, ప్రెస్ స్టిక్కర్లున్న వాహనాలను పట్టుకుని తనిఖీచేస్తే, వారు ఆయా శాఖలకు సంబంధించిన వ్యక్తులు కారని తెలిసింది. దీంతో వందల వాహనాలకు జరిమానా విధించారు. అయినా మళ్ళీ అదే బాటను వాహనదారులు పట్టి తమ వాహనాలకు పోలీసు, ప్రెస్ స్టిక్కర్లు వేసుకుంటున్నారు. ఇవి గల ప్రతి వాహనాన్ని తనిఖీచేసి జిల్లా కలెక్టర్ మంజూరుచేసిన అక్రిడిటేషన్ కార్డు ఉందా లేదా తెలుసుకోవాల్సివుంది. ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసేవాళ్ళు, మరికొంత మంది జులాయి యువత ఈ తరహా స్టిక్కర్లు వేసుకుని ఎంచెక్కా బలాదూర్‌గా తిరుగుతున్నారు. దీన్ని వెంటనే అరికట్టాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా నెల్లూరు నగర డిఎస్పీ పర్యవేక్షణలో ఆదివారం నంబరుప్లేట్లు, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, లైసెన్సులు, పోలీసు, ప్రెస్ స్టిక్కర్లు కలిగిన వాహనదారులపై నెల్లూరు నగర పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ళు, జనసంచారం ఉన్న రోడ్లపై తనిఖీలు జరిపారు. అనేకమంది వాహనదారులను తనిఖీచేసి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలన్నింటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ, విఆర్‌సి సెంటర్, పి.ఎస్.ఆర్ బస్టాండు, చిన్నబజారు, బారకాసు, నవాబుపేట, ఆర్ఆర్ వీధి, పాత చెక్‌పోస్టు, కనకమహల్ సెంటర్ ముత్తుకూరు బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, అయ్యప్ప గుడి సెంటర్, మినీబైపాస్, చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేశారు. నంబరు ప్లేటు లేని వాహనాలను పట్టుకుని వారి వద్ద లైసెన్స్‌లు కూడా లేకపోవడంతో ఆ వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ప్రెస్, పోలీసు స్టిక్కర్లున్న వాహనాలను నిలిపి



తనిఖీచేశారు. ఆ వాహనాలకు పోలీసు, ప్రెస్‌తో సంబంధంలేనిదిగా తేల్చి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

**ఫలించని పైరవీలు:** పోలీసుల తనిఖీల్లో వాహనాలను పట్టుకుంటే కొందరు రాజకీయ నాయకులు, ఛోటానాయకులు, మీడియా పత్రికా ప్రతినిధులతో పైరవీలు చేయించేందుకు ప్రయత్నించినా పోలీసులు వారి మాటలను లెక్కచేయలేదు. పట్టుకున్న వాహనదారులు చాలా మంది ఎమ్మెల్యేలు అనం వివేకా, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, తదితర నాయకుల పేర్లు చెప్పి తప్పించుకునేందుకు విఫలయత్నం చేసినా ఫలించలేదు.

• వై.యస్. ఆరోగ్యశ్రీ వల్లే అందరికీ ఆరోగ్యరక్ష

# వైయస్సార్సీపీ ఉచిత వైద్యశిబిరం




నెల్లూరు దర్గామిట్టలో కెవిఆర్ పెట్రోల్‌బంకు సమీపంలో వున్న వైయస్సార్సీపీ నెల్లూరురూరల్ నియోజకవర్గ కార్యాలయంలో ఈనెల 2న ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రముఖ శ్వాసకోశ వ్యాధి నిపుణులు పి.సునీల్‌కుమార్‌రెడ్డి రోగులను పరిశీలించి రుగ్మతగల వారికి మందులను ఉచితంగా అందించారు. శిబిరాన్ని ప్రారంభించిన వైయస్సార్సీపీ నెల్లూరు రూరల్ సమన్వయకర్త కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ సక్రమంగా నడుస్తున్నప్పుడు పేదలు నిశ్చితంగా వైద్యం చేయించుకునేవారని, ఈ ఉచిత వైద్యశిబిరాల అవసరం వుండేదికాదని అన్నారు. కాని నేడు ఆ ఆరోగ్యశ్రీకి తిలోదకాలు వదిలేలాగా ప్రభుత్వం 133వ్యాధులను ఆరోగ్యశ్రీ సేవల పరిధి నుంచి తొలగించిందన్నారు. అందువల్ల పేదప్రజలకు వైద్యసేవలు అందించే నిమిత్తం రూరల్ నియోజకవర్గంలో విస్తారంగా ఉచితవైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు ఏడు చోట్ల ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఇకపై ప్రతి ఆదివారం ఇదే కార్యాలయంలో ఒక ప్రముఖ వైద్యుడితో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వరరావు, కె.వి.రాఘవరెడ్డి, మందా బాబ్జీ, మహేష్, నరసింహయ్య ముదిరాజ్, మందా పెదబాబు, రాజమోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10 నుంచి ఇంటింటికి తెలుగుదేశంపార్టీ



ఈ నెల 10వతేదీ నుంచి ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమావేశం నెల్లూరు పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బీదా రవిచంద్ర అధ్యక్షతన ఈనెల1న జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలపై చర్చించారు. ఈనెల 10న సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలంలోని సౌత్ ఆములూరు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి రమేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమంతరావు, పార్టీరాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ కన్వీనర్ కిలారి వెంకటస్వామి నాయుడు, నెల్లూరు నగర అధ్యక్షుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



PDF Compressor Free Version



## నెల్లూరు కబుర్లు

# కలెక్టరేట్‌కు నిఘా కళ్ళు

ఇటీవల వాహనాలు చోరీకి గురవ్వడం, కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజు వచ్చే వారి సంఖ్య పెరగడంతో భద్రత కల్పించడానికి జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటుచేసారు. ఈనెల 3 నుంచి వారు బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు నైట్ వాచ్‌మెన్ మాత్రమే వుండేవాడు. ఇప్పుడు ముగ్గురు సెక్యూరిటీగార్డులను, ఒక సూపర్‌వైజర్‌ను కలెక్టర్ నియమించారు. పగలు, రాత్రి షిఫ్ట్‌డ్యూటీలలో వీరు పనిచేస్తారు. కలెక్టరేట్‌లో పగలు, రాత్రి ఏం జరుగుతుందో తెలుసుకునే విధంగా సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

# తొలకరి పలకరించింది

నైరుతి ఋతుపవనాల పుణ్యమా అని ప్రజలకు మండుతున్న ఎండల నుండి ఉపశమనం లభించింది. తొలకరి పలుకరించడంతో ఒళ్లు పులకరిస్తోంది. ఋతుపవనాల ప్రభావంతో మన జిల్లాలో తేలికపాటి వర్షాలు పడుతున్నాయి. వర్షాల మాటెలావున్నా మొన్నటివరకు 45డిగ్రీల దాకా కాసిన ఎండలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. వడగాలులు తగ్గాయి. వడదెబ్బలు ఆగాయి. వాతావరణం మారడంతో కరెంట్ కోతలు కూడా తగ్గాయి. మొత్తానికి వాతావరణం చల్లబడడంతో జనం వూపిరి పీల్చుకున్నారు.

# నమ్మినవారికి నేస్తం.. వెంకురెడ్డి



నమ్మినవారికి కొండంత అండగా నిలిచే మన స్తత్వం స్వర్గీయ ఆనం వెంకురెడ్డిదని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆనం వెంకురెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా రామలింగాపురం సెంటర్‌లోని తన తండ్రి విగ్రహానికి వివేకా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో విలువలకు, సిద్ధాంతాలకు కట్టుబడి వుండడం తమ తండ్రి నుండే నేర్చుకున్నామన్నారు. తన మనిషి అనుకున్న వారి కోసం ఆయన ఎంతవరకైనా పోరాడే వారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాట్ల నరసింహారావు, ఆనం విజయకుమార్ రెడ్డి, కొణిదెల సుధీర్, సన్నపరెడ్డి పెంచలరెడ్డి, పిండి సురేష్, ఏ.సి.సుబ్బారెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసి నగర్‌లో వెంకురెడ్డి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

కాగా వీరు వెళ్లిన తర్వాత మిగతా ముగ్గురు సోదరులకు దూరంగా వుంటున్న ఆనం జయకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా వచ్చి తన తండ్రికి నివాళులర్పించడం విశేషం.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము. ఆదివారం షాపు గలదు.

ADMISSIONS GUIDELINES - 2013
B.E/B.Tech
(All Branches)
Chennai Top Colleges
98416 05100 (TN)
09866955333 (AP)

# విజయవంతమైన 'చైనా' బ్యాచ్

నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు తమ మేలికలయికతో ఎంసెట్, నీట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో చరిత్ర సృష్టించాయి. ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు 20ర్యాంకుల వరకు శ్రీచైతన్య నారాయణ(చైనా బ్యాచ్) విద్యార్థులు కైవసం చేసుకోగా, నీట్-2013 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి పది ర్యాంకులు నారాయణ శ్రీచైతన్య విద్యార్థులకే దక్కాయి. ఇంజనీరింగ్‌లో మొదటి 50లోపు 47ర్యాంకులు, 75లోపు 71ర్యాంకులు, 100లోపు 94ర్యాంకులు శ్రీచైతన్య నారాయణ విద్యార్థులు సాధించడం విశేషం. మొట్టమొదటిసారిగా జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ 2013 ఫలితాల్లో మొదటిర్యాంక్ వై.రోహిత్‌కుమార్ సాధించగా, వరుసగా 9ర్యాంకులు కూడా చైనా బ్యాచ్ విద్యార్థులు దక్కించుకున్నారు. ఎంసెట్ మెడిసిన్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వడ్లపల్లి వెంకట వినీత్‌తో పాటు వరుసగా 20వ ర్యాంకు వరకు నారాయణశ్రీచైతన్య చైనా బ్యాచ్ విద్యార్థులే చేపట్టారు. మొత్తమ్మీద నారాయణ శ్రీచైతన్యల సంయుక్త సారథ్యంలో నిర్వహించే చైనాబ్యాచ్ విద్యార్థులే రాష్ట్ర స్థాయిలో అన్ని పరీక్షలలో నెం.1గా నిలవడం గర్వకారణం.

# దొడ్డ మనసు చాటుకున్న దొడ్ల కుటుంబం



దివంగత పైలెట్ దొడ్ల రంగారెడ్డి స్మారకార్థం ఆయన సోదరుడు దొడ్ల నరసింహారెడ్డి, కుమార్తె పొన్నలూరు సునీల, అల్లుడు పొన్నలూరు సింహాద్రి రెడ్డిలు ఈనెల 5న నెల్లూరులోని జయ భారత్ హాస్పిటల్‌కు విరాళంగా 2లక్షలు ట్రస్టీ గుర్రం సుధాకర్‌రావుకు అందించారు. బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన కీ॥శే॥దొడ్ల రంగారెడ్డి రెండవ ప్రపంచయుద్ధంలో శత్రుదేశాలతో పోరాడి చివరలో తన స్నేహితుడిని కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగంచేసిన అమరవీరుడు. కార్యక్రమంలో దొడ్ల హైమావతమ్మ, దొడ్ల కోదండరామిరెడ్డి, దొడ్ల రుక్మిణి, దొడ్ల హారిణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంట్‌డౌన్..!

(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహ, పీసీసీ చీఫ్ బొత్స సత్యనారాయణ, ఆర్థిక మంత్రి ఆనం అంతా ఒక్కటయ్యారు. డి.ఎల్ తర్వాత కిరణ్ టార్గెట్‌లో మరికొందరు మంత్రులున్నారు. ఇక వరుసబెట్టి బర్తరఫ్‌లు చేసుకుంటూపోతే కాంగ్రెస్‌లో చివరకు ఎవరూ మిగలరనే భయం కూడా వుంది. అందుకే కిరణ్ వ్యతిరేక వర్గం కేంద్రమంత్రి చిరంజీవిని ముందుపెట్టి కిరణ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. కిరణ్ విధానాల వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఏ గతి పట్టబోతుందనేది చిరంజీవి ద్వారా అధిష్టానానికి చెప్పించే ప్రయత్నం చేస్తుంది. "కిరణ్" డౌన్‌డౌన్ అనే నినాదంతో తమ గోడును సోనియా ముందు వినిపించే ప్రయత్నంలో వుంది.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి మూడింది. వై.యస్. మరణంతోటే కాంగ్రెస్‌కు కళపోయింది. జగన్ సొంత పార్టీ పెట్టాక సగానికిపైగా కాంగ్రెస్ ఖాళీ అయ్యింది. ఇప్పుడు కాంగ్రెస్‌లో కార్యకర్తల కంటే నాయకులే ఎక్కువ. ఇప్పుడు నాయకులు కూడా బయటకు పోతున్నారు. మిగిలిన వారిని ముఖ్యమంత్రే బయటకు పంపిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌కు ఇప్పుడు జరుగుతున్నవి ఆఖరిరోజులు. ఈ రాష్ట్రంలో ఇక ఇప్పట్లో కాంగ్రెస్ కోలుకోదు... లేవలేదు. రాజకీయ మేధావులు వూహిస్తున్నట్లుగా నవంబర్‌లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ముందస్తు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ అడ్రస్ గల్లంతే.

# బడాసాబ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడిని చేసింది. రాజ్యసభసభ్యుడిని చేసింది. అయన స్థాయికంటే ఎక్కువస్థానమే కల్పించింది. ఇక వెంకటస్వామి కొడుకు వివేక్‌ను రెండుసార్లు ఎంపీని చేసింది. తెలుగుదేశం నుండి వచ్చిన మందా జగన్నాథ్‌కు రాజకీయంగా ఆశ్రయమిచ్చింది కాంగ్రెస్‌పార్టీ. కాని ఈరోజు వాళ్లు ఆ పార్టీనే తిడుతూ టీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ ప్రేమను పంచే తల్లి లాంటిది. టీఆర్‌ఎస్ అనే పార్టీ సినిమా యాక్టర్‌లాగా కనిపించడంతో అటెళ్ళిపోయారు. కేసీఆర్‌కు టీఆర్‌ఎస్‌లో ఇప్పటికే చాలామంది బానిసలు వున్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్‌ల నుండి ఇంతకుముందే కొందరు టీఆర్‌ఎస్‌లోకి వెళ్లివున్నారు. వీరంతా కేసీఆర్‌కు ఊడిగం చేయాల్సిందే!

మా కుటుంబానికి ఆత్మీయులుగా వుంటూ మా ప్రతి అడుగులోను
తమ సహకారాన్ని అందిస్తున్న తుంగా కుటుంబం సారథ్యంలో వెలువడుతున్న
లాయర్
జాతీయ తెలుగు వారపత్రిక
33వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభసందర్భంగా
మా శుభాకాంక్షలు.



గ్రోసు గోపాలయ్య



వీరిశెట్టి హాజరత్‌బాబు

మీ ఆదరాభిమానాలు పొందుతున్న మా గ్రూప్
★ మురళీకృష్ణ 70 వెజ్ & నాన్‌వెజ్
Multicuisine A.C.Restaurant
★ మురళీకృష్ణ శాకాహారభోజనము
కాఫీ, టిఫిన్ & ఐస్‌క్రీమ్స్
★ మురళీకృష్ణ నేతి మిఠాయిలు
★ మురళీకృష్ణ పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్
మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు.

నిర్వాణ
మాగుంట లే అవుట్, నెల్లూరు

మురళీకృష్ణ 70 గ్రూప్ ఆఫ్ హోటల్స్
నెల్లూరు.

PDF Compressor Free Version



సింహపురి సమాచారం

విలీన గ్రామాల్లో...

# విద్యుత్ ధగధగలు

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన 15గ్రామాలకు సోమవారం నుంచి సిటీలెవల్లో కరెంటు అందిస్తున్నట్లు నెల్లూరు రూరల్, నగర ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరు ఏసీసెంటర్‌లోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థలో విలీనమైన 15పంచాయితీలకు ఇక నుంచి కరెంటు సరఫరా నగర తరహాలో ఇస్తున్నట్లు తెలిపారు. 95వేల జనాభా కలిగిన 15పంచాయితీల్లో 40వేల కుటుంబాల సౌకర్యార్థం నెల్లూరు నగర తరహాలో కరెంటు సరఫరా ఇచ్చామన్నారు. నగరంలో ఉన్న అన్ని సౌకర్యాలను విలీన ప్రాంతాలకు అందించనున్నట్లు తెలిపారు. వెంకటేశ్వరపురం గాంధీ గిరిజనకాలనీ, జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతాలకు విలీనమైన పంచాయితీల తరహాలో నగర విద్యుత్తు సరఫరా జరుగుతుందన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఇ కె.నందకుమార్ మాట్లాడుతూ విలీనప్రాంతాలకు నెల్లూరు నగర తరహాలో విద్యుత్తు సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందన్నారు. దీంతో సోమవారం నుంచి 15ప్రాంతాలకు నగర కార్పొరేషన్ తరహాలో విద్యుత్తు సరఫరా, విద్యుత్తు కోతలు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన గందరగోళం

**- సిపిఎం నేతల గగ్గోలు**



కమీషనర్‌కు వినతిపత్రాన్నందజేస్తున్న సిపిఎం నాయకులు

నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు రూపొందించిన వార్డుల పునర్విభజనపై సిపియం నాయకులు సోమవారం నగర కమీషనర్ జాన్‌శాంసన్‌ను కలిసి తమ అభ్యంతరాలతో వినతి పత్రం అందజేసారు. సిపియం నగర కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు వార్డుల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వలేదన్నారు. ప్రతులను ఎవరికీ అర్థంకాని రీతిలో ఇంగ్లీషులో ముద్రించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రతిపాదనల్లో వార్డులకు సంబందించిన హద్దులు, కలిపిన ప్రాంతాల పేర్లు లేకుండా కేవలం సర్వేనెంబర్లును చూపినందున ఏమీ అర్థంకావడం లేదన్నారు. గందరగోళంగా ఉన్న సరిహద్దులను సరిచేస్తేనే సమంజసంగా ఉంటుందన్నారు. అభ్యంతరాలను, సూచనలను డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్‌కు పంపించమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీసభ్యులు కత్తి శ్రీనివాసులు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అరిగెల రమమ్మ, పి.సూర్యనారాయణ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# గొలుసుదొంగను పట్టేసామోచ్..!



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బి.వి.రమణకుమార్

హమ్మయ్య! ఎట్టకేలకు నెల్లూరులో పోలీసులు ఒక గొలుసు దొంగను పట్టుకున్నారు. 45సవర్ల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరులో పోలీసులుండారని నిరూపించుకున్నారు. గత ఏడాది నుంచి ఇప్పటిదాకా నెల్లూరు బివి నగర్, వేదాయపాళెం, త్యాగరాజనగర్ తదితర ప్రాంతాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన నిందితుడు బోయిన అనిల్‌కుమార్ నెల్లూరు రూరల్ మండలం కొత్తవెల్లంటి గ్రామ నివాసి అని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్‌హాలుతో ఈనెల 3న ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బివి రమణకుమార్ తెలిపారు. ఈ మధ్య గాంధీనగర్‌లో ఓ మహిళ మెడలో గొలుసు లాగేసే సమయంలో దొంగ సెల్‌ఫోన్ కిందపడిపోవడంతో దాని ద్వారా పోలీసులు కూపీలాగి నిందితుడ్ని అరెస్ట్ చేసారు. ఈనెల 2న జొన్నవాడ రోడ్డులోని నవబాల దుర్గాదేవి గుడి దగ్గర రూరల్ సిఐ సుధాకర్‌రెడ్డి అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు బోయిన అనిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి విచారించగా నేరాలు అంగీకరించినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి దాదాపు 7లక్షలు విలువచేసే 45సవర్ల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీసొత్తును రికవరీ చేసిన నగర డిఎస్పీ పి.వెంకటనాథ్‌రెడ్డి, సిసిఎస్ సిఐ వీరాంజనేయరెడ్డి, ఐదో నగర సిఐ రాజశేఖరరెడ్డి గ్రామీణ సిఐ సుధాకరరెడ్డి తదితర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. ఇంత వరకు బాగానే వుంది. సరైన నిఘా వుంటే సంవత్సరం రోజుల నుంచి ఇన్ని గొలుసు దొంగతనాలు జరిగేవా? అంతేకాదు ఈ ఒక్క దొంగను పట్టుకోగానే నెల్లూరులో గొలుసు దొంగతనాలు ఆగిపోతాయా? కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన నెల్లూరు పోలీసులు వ్యవహరిస్తున్నారని ప్రజల ఉవాచ. ప్రజల సంరక్షణే తమ బాధ్యతగా, ఉద్యోగధర్మంగా భావించి చిత్తశుద్ధితో పోలీసులు వ్యవహరిస్తే మిగిలిన గొలుసు దొంగలు కూడా దొరికిపోతారు. మహిళలలో అభద్రతా భావం తొలగిపోతుంది. శభాష్ పోలీస్ అనిపించుకుంటారు.

# జిల్లాలో తహశీల్దార్ల బదిలీలు

నెల్లూరు జిల్లాలో పలువురు తహశీల్దార్లను బదిలీచేస్తూ జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ఉత్తర్వులు జారీచేశారు. వింజమూరులో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్‌ను పదోన్నతి కల్పించి అక్కడే తహశీల్దార్‌గా నియమించారు. అక్కడ పనిచేస్తున్న కె.సాంబశివరావును కోవూరుకు అక్కడున్న ఎం.వి.ఆర్.సాయిబాబాను అల్లూరుకు బదిలీ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం సి.ఎస్.డిటిగా ఉన్న ఆర్.రామాంజనేయులను తహశీల్దార్‌గా పదోన్నతిపై ఎ.ఎస్.పేటకు బదిలీచేశారు. చిల్లకూరులో పనిచేస్తున్న ఉమాదేవిని కలువాయికి బదిలీచేశారు. ఇక్కడ సురేంద్రనాథ్‌ను నియమించారు.


32 సంవత్సరాలుగా నెల్లూరీయుల గుండెల్లో
పదిలమైన స్థానాన్ని పొంది
33వ యేట అడుగిడిన సందర్భంగా
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
32వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.





డా॥ టి.రవికుమార్, M.D.(Paed.), D.C.H.
Director / Chief Consultant
రవి చిన్నపిల్లల ఆసుపత్రి
RICH HOSPITALS
The Exclusive Paediatric Hospital from Premature to Teenager
Recognized by National Board of Examinations (DNB), New Delhi
పొగతోట, నెల్లూరు, ఆం.ప్ర.ఫోన్: 2328562, 2309006 (ఎమర్జెన్సీ)
24 గం॥లు చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

PDF Compressor Free Version

# మెడికల్ చరిత్రలో 'ఆల్‌టైమ్ రికార్డ్'

## నీట్-2013 లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు
## ఎంసెట్-మెడికల్ లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు

# నారాయణ శ్రీచైతన్య కే

EAMCET-2013 State 1 Rank — V. Venkata Vineeth, H.T. No. 6407114

NEET-2013 State 1 Rank — Rohith Kumar .Y, H.T. No. 8224025

## నీట్ - 2013 రాష్ట్ర స్థాయిలో

| Rank | Name | H.T. No. |
|---|---|---|
| 1 | Rohith Kumar .Y | 8224025 |
| 2 | A. Praveena | 6405344 |
| 3 | Y. Abhiram | 5902022 |
| 4 | M. Jagadeesh Reddy | 8206025 |
| 5 | TNC Pranav | 5901038 |
| 6 | SSK Venkatesh | 8410135 |
| 7 | G. Abhinav | 6405298 |
| 8 | P. Likitha | 8202481 |
| 9 | S. Dheeraj Reddy | 8211647 |
| 10 | V. Sai Phani | 8204053 |

## ఎంసెట్-2013

| Rank | Name | H.T. No. |
|---|---|---|
| 1 | V.V. Vineeth | 6407114 |
| 2 | R.K. Yenuketi | 8224025 |
| 3 | M. Jagadeesh Reddy | 8206025 |
| 4 | SSK Venkatesh | 8410135 |
| 5 | Chekuri Ritvik | 6406224 |
| 6 | Avuthu Praveena | 6405344 |
| 7 | N. Gowtham Reddy | 6403334 |
| 8 | S. Chiranjeevi | 8222043 |
| 9 | S. PRAGNA | 5907059 |
| 10 | K. SUKUMAR | 6405288 |
| 11 | R.H. Sri Thej | 8202051 |
| 12 | TNC PRANAV | 5901038 |
| 13 | BHAVYA REDDY A | 6202275 |
| 14 | P. LIKHITHA | 8202481 |
| 15 | BAYYE SWAPNA | 8216291 |
| 16 | C. VIVEKAN REDDY | 5001826 |
| 17 | K. RAJKUMAR AGRAWAL | 6403252 |
| 18 | GANESH YALLA BANDI | 8212043 |
| 19 | M. VAISHNAVI | 8216041 |
| 20 | K. SUJITH REDDY | 8208031 |

## ఎంసెట్-2013 మెడికల్ లో 100 లోపు ర్యాంకులు

| Rank | Name | H.T. No. |
|---|---|---|
| 21 | Y. Saikaustubh | 5901145 |
| 23 | K. Alekya | 8216031 |
| 24 | G. Abhinav | 6405298 |
| 25 | P. ABHIJITH | 6402254 |
| 26 | J. Sridutt | 8412141 |
| 27 | B. Mounika | 8409131 |
| 28 | P. Sowmya | 6401099 |
| 29 | M. Swetha Reddy | 6405348 |
| 30 | G. A. Y. Manaswini | 6406109 |
| 31 | K. S. Krishna | 8222041 |
| 32 | K.S. Sravani | 6405141 |
| 33 | Y. Abhiram | 5902022 |
| 34 | V.S. Phani | 8204053 |
| 36 | K.C. Ramesh | 6106319 |
| 37 | K.L. Anil Chandra | 8224029 |
| 38 | A.K. Chary | 5902201 |
| 39 | B. Sechitha | 8225037 |
| 41 | G.V.K. VAMSHI | 8201031 |
| 42 | M. Ranadheer | 8217019 |
| 43 | J.S. Shraddha | 6002390 |
| 44 | A. Suguna Sree | 6401075 |
| 45 | C.V. Monika | 8226939 |
| 46 | CH. Rahul | 6405120 |
| 47 | CH. PRAGNITHA | 5702085 |
| 48 | K. Venkatesh | 8213037 |
| 49 | BH DLN Manogna | 6405387 |
| 50 | T.B. Krishna | 6905237 |
| 51 | N.D.K. Sashidhar | 8222265 |
| 52 | R. Sadanand | 5905749 |
| 53 | K. M Teja | 8212557 |
| 54 | C. C Anil Kumar | 8207035 |
| 55 | G M Srinivas | 8223053 |
| 56 | E D Eswaramma | 8210029 |
| 57 | E. Sohan | 6405336 |
| 58 | K R Karthick | 8212867 |
| 59 | K. Saifuddin | 6302589 |
| 60 | P. Sri Lakshmi | 8214241 |
| 61 | T.G. SRAVANTHI | 6406389 |
| 62 | K. Akhil Yadav | 5405330 |
| 63 | G. Sarnaik | 6403140 |
| 64 | S. Yogendra | 8202206 |
| 65 | S S A Talasila | 5907085 |
| 66 | K. TRISHALA REDDY | 6405652 |
| 67 | J C Kanth | 8204095 |
| 68 | A V S Suresh | 8206037 |
| 69 | Y Y Mohan | 5704009 |
| 70 | A S R C Murthy | 5706107 |
| 71 | V Keerthi Reddy | 6402039 |
| 72 | P Srija | 6004162 |
| 74 | N. JAGADEESH | 6001348 |
| 75 | B Rithwik | 6002496 |
| 76 | G Harika | 6407146 |
| 77 | N P Reddy | 8216039 |
| 78 | DARPAN SOHNI | 5906299 |
| 79 | V S Sashank | 8222036 |
| 80 | S Dheeraj Reddy | 8211647 |
| 81 | C G Varma | 8214021 |
| 83 | R Tejaswini | 6106666 |
| 84 | C G Raju | 8202039 |
| 85 | T K Pavan Kumar | 8224031 |
| 86 | G Ramesh | 6461246 |
| 87 | M Akhila | 6403137 |
| 88 | Y Mithun Rao | 8222180 |
| 89 | SREEJA MUVVA | 5901119 |
| 90 | C S Chandana | 6408117 |
| 91 | B Aparna | 6407144 |
| 92 | NIVEDITHA REDDY | 5903521 |
| 93 | R Saravana Kumar | 0106375 |
| 94 | E Varshitha | 6405373 |
| 95 | B Srihitha Reddy | 6406129 |
| 96 | M Suhas | 5904445 |
| 97 | S M Khasim | 8212045 |
| 98 | NEL SUSMITHA | 7604269 |
| 99 | D Manjeera | 6903277 |
| 100 | B. KOMAL | 7605273 |

### ఎంసెట్ - 2013

| స్టేట్ ర్యాంకులు | నారాయణ శ్రీచైతన్య ర్యాంకులు | ర్యాంకుల % |
|---|---|---|
| మొదటి 10 ర్యాంకుల్లో | 10 | 100% |
| 20 ర్యాంకుల్లో | 20 | 100% |
| 50 ర్యాంకుల్లో | 47 | 94% |
| 100 ర్యాంకుల్లో | 95 | 95% |
| 500 ర్యాంకుల్లో | 437 | 87% |
| 1000 ర్యాంకుల్లో | 857 | 86% |
| 2000 ర్యాంకుల్లో | 1657 | 83% |

ఎంసెట్-2013 100 లోపు **95** ర్యాంకులు

# నారాయణ శ్రీచైతన్య విద్యాసంస్థలు

చైనా బ్యాచ్ MPL CO ప్రోగ్రామ్ అడ్మిషన్లకై సంప్రదించండి :

★ పై ఫలితాలన్నీ శ్రీచైతన్య, నారాయణ, శ్రీ శర్వాణి ఎడ్యుకేషనల్ సొసైటీల సౌజన్యంతో ప్రకటించినవి

### నీట్ - 2013

| స్టేట్ ర్యాంకులు | నారాయణ శ్రీచైతన్య ర్యాంకులు | ర్యాంకుల % |
|---|---|---|
| మొదటి 10 ర్యాంకుల్లో | 10 | 100% |
| 20 ర్యాంకుల్లో | 18 | 90% |
| 50 ర్యాంకుల్లో | 44 | 88% |
| 100 ర్యాంకుల్లో | 84 | 84% |

నీట్ - 2013 లో 100 లోపు **84** స్టేట్ ర్యాంకులు

నారాయణ శ్రీచైతన్య (చైనా) బ్యాచ్‌లో అడ్మిషన్లు కోరువారు వివిధ ప్రదేశములలోని చైనా బ్యాచ్ క్యాంపస్‌లను డైరెక్టుగా సంప్రదించి మాత్రమే అడ్మిషన్లు తీసుకొనవలెను. మరెక్కడైనా తీసుకున్న అడ్మిషన్లు పరిగణలోకి తీసుకొనబడవు.

PDF Compressor Free Version




# ఎంసెట్ చరిత్రలో 'ఆల్‌టైమ్ రికార్డ్'

## ఇంజినీరింగ్‌లో స్టేట్ 1st ర్యాంక్.. టాప్ 10లో 10 ర్యాంకులు

# శ్రీచైతన్య నారాయణ కే

State 1 ENGINEERING Rank
P. Sai Sandeep Reddy
H.T. No. 1906422

ఇంజినీరింగ్‌లో 10 లోపు 10 ర్యాంకులు

| Rank | Name | H.T.No. |
|---|---|---|
| 1 | P. Sai Sandeep Reddy | 1906422 |
| 2 | G. Srujan Raj | 4418098 |
| 3 | K Gokul | 4222815 |
| 4 | K. Sai Kiran | 1808830 |
| 5 | Y. Jyotshna | 4431175 |
| 6 | V. Vamshi Krishna | 1803600 |
| 7 | V. Kranthi | 1907352 |
| 8 | K. Dinesh | 4248243 |
| 9 | A. Ravi Chandra | 1903322 |
| 10 | B. Gowri Shankar | 4222848 |

ఇంజినీరింగ్‌లో 100 లోపు ర్యాంకులు

| Rank | Name |
|---|---|
| 11 | Alameluvari Anirudh |
| 12 | Thammana Sai Rohith |
| 13 | B. V. Sai Kedarnath Goud |
| 14 | Malladi Karthik Dixit |
| 15 | Malgireddy Spoorthy |
| 16 | Koyalkar Devanshu |
| 17 | G. Pothamsetty Mahendra |
| 18 | Annepu Sai Sriharsha |
| 19 | Ishmeet Singh |
| 20 | Kurusetti Vinay Gupta |
| 21 | Pampana Sai Kishan |
| 22 | Karusala Srivaishnavi |
| 24 | Maryala Nikhil |
| 25 | M. Vara Lakshmi Rajendra |
| 26 | Korlagunta Pramodh |
| 27 | S. Venkata Sailesh |
| 28 | K. Gautham Reddy |
| 29 | Mahankali Saketh |
| 30 | A. T. Justice Vaidheya |
| 31 | Malepati Harish Naidu |
| 32 | Karre Naga Raju |
| 33 | S. S. S. Ganesh |
| 34 | E. Nitheesheesh Reddy |
| 35 | Y. Naga Sai Vineela |
| 36 | Sai Charitha Akula |
| 37 | Sibbala Leena Madhuri |
| 38 | Pagadala Akhil |
| 39 | Cherukuri Saryateja |
| 41 | S K Bharath |
| 42 | Bhatraju Chaitanya |
| 44 | V. Rao Chippada |
| 45 | Gayam Priyanka |
| 46 | Shaswat Chaubey |
| 47 | M. Viswa Virinchi |
| 48 | K Suma |
| 49 | S. Venkata Sai Suraj |
| 50 | N. Surya Sai Ritwik |
| 51 | Kandula Varshith |
| 52 | G. Harinatha Reddy |
| 53 | Sk Mohammad Shaikshavali |
| 54 | Meesala Venkat Kalyan |
| 55 | Renu Krishna Gutta |
| 56 | S. Kumar Reddypelly |
| 57 | L Rahul |
| 58 | Arabu Revanth Kumar |
| 59 | Y. S. S. Venkata Sasi Kiran |
| 60 | Calli Jayanth |
| 61 | Nimmagadda Sithal |
| 62 | Chunduri Pramod |
| 63 | Siva Kesava Reddy K. |
| 64 | C. Raja Mohan Reddy |
| 65 | Shaik Ameer Basha |
| 66 | Amanchi Girish Kumar |
| 67 | K. Venkata Aditya |
| 68 | Dunna Manideep |
| 70 | C. S V N S Saryateja |
| 71 | C. Srinath Sharma |
| 72 | Senghani Ankit Patel |
| 73 | Vemula Akhil |
| 74 | Koppuravuri Sumanth |
| 75 | Boppana Ramya Sree |
| 76 | Avula Hari Gokul |
| 77 | Narani Shiva Bhushan |
| 78 | Jaju Darshan |
| 79 | Kurma Akhil |
| 80 | Marupalli Kuladeep |
| 81 | Labhishetty Sahiti |
| 82 | Geetu Harish |
| 83 | Koppisetti Nikhileswar |
| 84 | N N Venkatesh |
| 85 | Bankuru Dharma Teja |
| 86 | K Sasi Kiran Reddy |
| 87 | Kese Rohith Kumar |
| 88 | Cheedella Surya Teja |
| 89 | P. Venkata Adithya |
| 91 | M. Owais Khan |
| 93 | M. V B N Sai Sravanthi |
| 94 | L. Meghana Gudapati |
| 95 | C. Bhanu Prakash |
| 96 | V. Veda Mounika |
| 97 | Vibhor Gupta |
| 98 | C. Sai Siri Reddy |
| 99 | M. Naga Sasikanth |
| 100 | Katreddy Harsha |

శ్రీచైతన్య నారాయణ ఇంజినీరింగ్ ర్యాంకుల విశ్లేషణ

| మొదటి | సాధించిన ర్యాంకులు | ర్యాంకుల % |
|---|---|---|
| 10 లోపు | 10 | 100% |
| 20 లోపు | 20 | 100% |
| 50 లోపు | 47 | 94% |
| 100 లోపు | 94 | 94% |

ఇంజినీరింగ్‌లో 100 లోపు 94 ర్యాంకులు

| స్టేట్ ర్యాంకులు | శ్రీచైతన్య నారాయణ సాధించిన ర్యాంకులు |
|---|---|
| 500 లోపు | 432 |
| 1000 లోపు | 844 |
| 10000 లోపు | 7009 |

# శ్రీచైతన్య నారాయణ విద్యాసంస్థలు

చైనా బ్యాచ్ CO IPL ప్రోగ్రామ్ అడ్మిషన్లకై సంప్రదించండి :

సైఫాబాద్, కాపూరి హిల్స్-హైదరాబాద్ 9247088401, 9248080813
మయూరి భవన్, విజయవాడ 9246495924
వేదవ్యాస్ - వైజాగ్ 9290835183
వేదవ్యాస్ - తిరుపతి 9908838027
వేదవ్యాస్ - నెల్లూరు 9912343803

నారాయణ శ్రీచైతన్య (చైనా) బ్యాచ్‌లో అడ్మిషన్లు కోరువారు వివిధ ప్రదేశములలోని చైనా బ్యాచ్ క్యాంపస్‌లనుడైరెక్టుగా సంప్రదించి మాత్రమే అడ్మిషన్లు తీసుకొనవలెను. మరెక్కడైనా తీసుకున్న అడ్మిషన్లు పరిగణలోకి తీసుకొనబడవు.

• పై ఫలితాలన్నీ శ్రీచైతన్య, నారాయణ, శ్రీ శర్మాణి ఎడ్యుకేషనల్ సొసైటీల సంయుక్తంగా ప్రకటించినవి.

PDF Compressor Free Version



కదంబం

## ఆలోచనలు అక్షరాలయ్యేవేళ...

కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
కనిగిరి, 9948774243.

జీవాణువులను గర్భీకరించుకొని
శిశువుకు జన్మనిచ్చి అమ్మైనట్లు
జీవాక్షరాలను గర్భీకరించుకొని
కవితకు జన్మనిచ్చి కవియై పోవాలంటే...
ఆలోచన అక్షరమై జనకట్టాలంటే
రగిలే ఆవేశాలను జోకొడుతూ
ఎన్ని రాత్రులకు కన్నీటిజోలలు పాడాలో
ఎన్నెన్ని గాయాలను
ఊహల ఊయల్లో ఊపుతూ నిద్రపుచ్చాలో!
దుఃఖిత జీవితాలను
నెత్తురోడే హృదయాలను స్పృశతపరిచే
వో వాక్యాన్ని కవి కలగనాలంటే
నిద్రను భద్రంగా కన్నెప్పల కింద కప్పెడుతూ
ఎంతకాలం కలల ప్రపంచాన్ని మేల్కొలపాలో!
కాల్పనిక లోకాన్ని జోడించాలో!!
కవి వో...
అద్భుతమైన పద్యాన్ని నిర్మించాలంటే
దట్టంగా, చుట్టుముట్టిన ఆలోచనా రవళిలో దగ్ధమౌతూ
ఎన్ని వేకువలను తొలి కోడికూతై
తట్టిలేపాలో! వేగుచుక్కై వేగునడపాలో!
అనుక్షణం వెంట తిరిగే దినచర్యానుదుఃఖిత సహచరిణీ కళ్ళను
కవిత్వంతో తుడిచి
శిశిర వేదనల విపంచిని వసంత రాగాలతో మీటి
ఆమె హృదిలో ఆనందశోభను అతికించాలంటే...
కవి, ఎన్ని ఉషోదయాలను
ఉజ్జ్వల కవితాస్త్రమై తాకాలో!
కవి వో పద్యాన్ని పదునెక్కించాలంటే
సాయంసంధ్యవేళ ఆకాశాన్ని ఛేదిస్తూ
గూటికి చేరేందుకు గమ్యాన్ని వెతికే పక్షిలా
కవి తాను అల్లుకున్న పద్యంలోకి
ఎన్నిసార్లు తన్ను తాను జార విడుచుకోవాలో
విశ్రాంతిని అవిశ్రాంతమైన కృషికి
తాకట్టుపెట్టాలో!
వేనవేల శబ్దాలను నిశ్శబ్దాలను దాటుకుంటూ
అనంతాన్వేషణ లక్ష్యంతో
పద్యం జీవనదిలా ప్రవహించాలంటే
అప్పుడే పగిలిన పిల్లంత కొత్తగా
కన్నీరంత మెత్తగా
అవనీతలమంత గాంభీర్యమైన విశాలంగా
ఆకాశమంత ఎత్తుగా
సముద్రమంత లోతుగా కవి హృదిలోంచి
ఎన్ని కోణాల్లో పద్యం వికసించాలో!

## "సన్" సత్కారాలు

నెల్లూరు టౌన్‌హాలులో ఈ నెల 2న సన్‌యూత్ సేవాసంస్థ ఆధ్వర్యంలో పాటల పోటీలు, నృత్యపోటీలు, కవిసమ్మేళనాలు జరిగాయి. ప్రసిద్ధ సింహపురి గాయకులు పాటూరు శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన తొలి సభకు సన్ సంస్థ అధ్యక్షులు ఆబోతు దశయ్య అధ్యక్షత వహించగా డైరెక్టర్ కుమారి లహరి, ప్రముఖనటులు వల్లకవి వెంకటసుబ్బారావు, నాట్యాచార్య ఎస్.వి.రమణయ్యలు పాల్గొన్నారు. సాయంత్రం సభలో వివిధ రంగాలలో ప్రావీణ్యం కలిగిన యస్.కె.అమీర్‌జాన్, తంగిరాల రాధాకృష్ణ శర్మ, బిరుదవోలు రామిరెడ్డి, మోపూరు పెంచలనరసింహం, సిహెచ్ పద్మనాభం, సరాబు శ్రీనివాస్‌కుమార్, యాకసిరి నాగమణి, యస్‌డి ఖాసీం, సోనియా జస్విన్, యమ్.వెంకటశేషు, టి.సిద్ధయ్య, యస్.వి.సుబ్రహ్మణ్యంలను ముఖ్యఅతిథులు ఐటీడీఏ సమగ్ర గిరిజనాభివృద్ధి అధికారి యాకసిరి వెంకటేశ్వర్లు, ఎ.పి. యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.జయప్రకాష్‌లు ఘనంగా సత్కరించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన పేద గిరిజన విద్యార్థినీవిద్యార్థులను తెలుగుతల్లి ప్రతిభాపురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్ట్ డా॥ వి.సురేష్‌బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన యోగా, మేజిక్‌లు అందరినీ అలరించాయి.

# ఆంధ్రాలో ఆపరేషన్ క్లీన్ కాంగ్రెస్

శ్రీను గల్పిక

అది బాంబుపేలుళ్ల రహిత నగరంగా ఐఎస్ఐ గుర్తింపు పొందిన భాగ్యనగరం. ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి తన ఇంట్లో కూర్చుని నాలుగురోజులుగా దినపత్రికలు చదవడం పెండింగ్‌లో వుండడంతో అన్నీ ముందేసుకుని చదువుతున్నాడు. అప్పుడే ఆయన సెల్‌ఫోన్ మోగింది. నెంబర్ చూసాడు. ఢిల్లీ నుండి అహ్మద్‌పటేల్... ఫోన్ ఎత్తాడు. అమ్మగారు మిమ్మల్ని వెంటనే రమ్మన్నారని అహ్మద్ చెప్పేసి పెట్టేసాడు. కిరణ్ సర్దిపెట్టిన సూట్‌కేసును చేత్తో పట్టుకుని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అక్కడ చెకింగ్‌పాయింట్ వద్ద సెక్యూరిటీ ఆపి టికెట్ చూపించమని అడిగారు. కిరణ్ జేబులో నుండి ఒక కార్డు తీసి 'పాస్' అని చూపాడు. అది కిరణ్ కోసం ప్రత్యేకంగా హైదరాబాద్ - ఢిల్లీల మధ్య ప్రయాణానికి విమానయానశాఖ జారీచేసిన సీజన్‌పాస్. సెక్యూరిటీ అది చూసి లోపలకు పోనిచ్చారు. కిరణ్‌కుమార్‌రెడ్డి విమానమెక్కి తన సీట్లో కూర్చున్నాడు. ఆయన పక్కనే బొత్స సత్యనారాయణ వున్నాడు. బొత్స వుండి... సీఎం గారు, మీరూ ఢిల్లీకేనా అని అడిగాడు. కిరణ్‌కు మండి... సినిమాహాల్లో కనిపించినవాడిని మీరూ సినిమాకొచ్చారా అని అడిగినట్లుంది. ఢిల్లీ ఫ్లైటెక్కితే ఢిల్లీకి కాకుండా కరాచీకో, కాబూల్‌కో పోతామా అని కోపంగా మాట్లాడాడు. ఏదో ఫార్మాలిటీకి అడిగాలే అని సత్తిబాబు సర్దిచెప్పాడు. ఎయిర్‌హోస్టెస్ రైట్ రైట్... అనగానే విమానం గాల్లోకి లేచింది. ఢిల్లీ పోవాలంటే 3గంటలు పడుతుంది. ఖాళీగా వుండడం ఎందుకని కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖం మీద టవల్ కప్పుకుని నిద్రలోకి జారుకున్నాడు.

★★★★★

ఢిల్లీలోని టెన్‌జనపథ్... అక్కడ వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఆరుబయట చాపలువేసుకుని పడుకుని వున్నారు. వాళ్లంతా రెండురోజులుగా సోనియాగాంధీ దర్శనం కోసం పడిగాపులు కాస్తున్నవాళ్లే! వి.హెచ్.హనుమంతురావు ఒక పెద్ద టీక్యాన్ తెచ్చి అక్కడ పెట్టాడు. నాయకులంతా నిద్రలేచి క్యూలో నిలబడ్డారు. వి.హెచ్. ఒక్కొక్కరికి ఒక్కో టీకప్పు అందించాడు. అప్పుడే కిరణ్‌కుమార్‌రెడ్డి లోపలకు పోబోతున్నాడు. వి.హెచ్. ఆయన్ను గుర్తుపట్టకుండా ఆపి... ఏయ్ నీకు స్పెషలా... టీ కావాలంటే క్యూలో రావాలని తెలియదా అని కసిరాడు. ఆ మాటకు కిరణ్‌కు చిర్రెత్తుకొచ్చింది. ఏయ్... హనుమంతురావు, ఎవరనుకుంటున్నావ్ నన్ను అని కసిరాడు. అప్పుడు కిరణ్‌ను గుర్తుపట్టిన వి.హెచ్... సారీ, సీఎం గారు అంటూ లోపలకు పోనిచ్చాడు. కిరణ్ లోపలకు వెళ్లి, ఆంధ్రా సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వచ్చాడని మేడమ్‌గారికి చెప్పు అని ఆమె పిఏకు చెప్పాడు. పి.ఏ అలాగేనని లోపలకు వెళ్లి సోనియాకు చెప్పాడు. కిరణ్ వచ్చాడనగానే వంటింట్లో అంట్లు తోముతున్న సోనియా వాటిని అక్కడే వదిలేసి ఆ మసిచేతులతోనే గబగబ బయటకు వచ్చింది. రావడంతోటే... కిరణ్‌జీ ఎంత సేపయ్యింది మీరొచ్చి... వెయిట్ చేయించానా... సారీ కిరణ్ గారు అని అంది. ఫర్లేదు మేడమ్... నేను ఇప్పుడే వచ్చానులే... మీరేం ఫీల్ కావద్దు అని, ఇంతకూ నన్నెందుకు పిలిపించారని అడిగాడు. దానికామె... ఆంధ్రప్రదేశ్‌లో మనం మొదలుపెట్టిన ఆపరేషన్ క్లీన్ కాంగ్రెస్ ఎంతవరకు వచ్చిందని అడిగింది. అందుకు కిరణ్... ఆపరేషన్ చాలా వేగవంతంగా ముందుకు సాగుతోంది మేడమ్... జగన్ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెట్టాక కాంగ్రెస్‌పార్టీ సగం క్లీన్ అయ్యింది. మీరు నాకు పూర్తి అధికారాలు అప్పగిస్తే మిగతా సగాన్ని కూడా క్లీన్ చేస్తానన్నాడు. ఆయన ఆత్మస్థైర్యం సోనియా గాంధీకి తెగనచ్చేసింది. నీ ఇష్టం వచ్చినట్లు చెయ్... అని చెప్పేసింది. అంతే కిరణ్ తిరుగు ప్రయాణం కట్టాడు. నేరుగా సచివాలయానికి చేరుకుని మంత్రివర్గం నుండి డి.ఎల్. రవీంద్రరెడ్డిని బర్తరఫ్ చేశాడు. డి.ఎల్ బర్తరఫ్‌ను ప్రశ్నించిన పాపానికి బొత్స సత్యనారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, వట్టి వసంతకుమార్, పితాని సత్యనారాయణలను బర్తరఫ్ చేశారు. తనంటే పడని 75శాతం మంది నాయకులను పీసీసీ పదవుల నుండి పీకేసాడు. ఈ పరిణామాలతో కాంగ్రెస్‌లో మిగిలివున్న కొద్దిమంది నాయకులు హడలిపోయారు. ఢిల్లీకి పరుగులు తీసి... మేడమ్ కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీని సర్వనాశనం చేస్తున్నాడు. మీరే ఎలాగైనా కాపాడాలని మొరపెట్టుకున్నారు. వెంటనే సోనియాగాంధీ కిరణ్‌కు ఫోన్ చేసి ఢిల్లీ రమ్మంది.

★★★★★

టెన్‌జనపథ్‌లో పంచాయితీ.. కాంగ్రెస్ పెద్దలంతా కూర్చునివున్నారు. సోనియా వుండి.. నేను ఆంధ్రాలో కాంగ్రెస్‌ను క్లీన్ చేయమన్నాను. మీరేం చేసారు అని అడిగింది. అందుకు కిరణ్... ఆ పని దాదాపు పూర్తి కావచ్చింది మేడమ్. జగన్‌తో సగం మంది వెళ్లిపోయారు. టీఆర్ఎస్‌తో తెలంగాణ నాయకులంతా వెళ్లిపోయారు. కొంతమందిని బర్తరఫ్‌ల పేరుతో నేనే పంపిస్తున్నాను. ఇంకో ఆరు నెలలు ఆగితే పార్టీలో నేను తప్పితే ఇంకెవరూ మిగలరు. అప్పుడు పార్టీ క్లీన్‌గా వుంటుంది అని చెప్పాడు. ఆ మాటకు సోనియా నెత్తినోరు బాదుకుంటూ... అయ్యో కిరణ్ ఎంత పని చేసావ్... పార్టీని క్లీన్ చేయమంటే, పార్టీలో ఎవరినీ లేకుండా చేయమని కాదు... కళంకితులను తొలగించి పార్టీని ప్రక్షాళన చేయమని అని అంది. అప్పుడు కిరణ్... నేను చేసింది కూడా అదే కదా మేడమ్... కళంకితులనంతా పార్టీ నుండి తొలగిస్తే పార్టీలో ఇంకెవరూ మిగలరు కదా అని చెప్పాడు. ఆ మాటకు సోనియా నోటమాట రాక నిశ్చేష్టురాలయ్యింది.

# వైభవంగా చెంగాళమ్మ బ్రహ్మోత్సవాలు



నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటలో వెలసియున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 1వ తేదీ అమ్మవారు సింహవాహనంపై ఊరేగారు. ఉదయం అభిషేకాలనంతరం బంగారుకాంతులతో అమ్మవారు బంగారు చీరలో భక్తులను కటాక్షించారు. సాయంత్రం 6గంటలకు సుళ్ళుఉత్సవం జరిగింది. పంబలోళ్ళు, తప్పెట్ల మోతలకు అనుగుణంగా గజ్జెకట్టిన గొల్లలు కిలారింపులతో వీర తాళ్ళు వేస్తూ నృత్యం చేసారు. రాత్రి 9గంటలకు మహిషాసురుడు, చెంగాళమ్మ తల్లి మధ్య యుద్ధఘట్టం జరిగింది. మహంకాళిరూపంలో ఉన్న అమ్మణ్ణి వివిధ రూపాల్లో ఉన్న మహిషాసురుడి తలలు ఒక్కొక్కటిగా నేల కూలుస్తూ వధిస్తుంది. అమ్మణ్ణి తరపున పాలక మండలి ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి కత్తిచేతబట్టి మహిషాసురుడి తలలు నరికారు. అనంతరం బాణాసంచా వేడుకలు ఆకట్టుకున్నాయి. ప్రీతిపాత్రమైన సింహవాహనంపై అమ్మణ్ణి మహిషాసురమర్ధిని అలంకారంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చింది. అంగరంగవైభవంగా గ్రామోత్సవం జరిగింది. కేరళ కళాకారులచే చంద్ర మేళం, తంజావూరు కళాకారులతో గరగనృత్యాలు, మంగళవాయిద్యాలు తప్పెట్లుతో అమ్మణ్ణి గ్రామవీధుల్లో ఊరేగారు. ఈ పూజా కార్యక్రమాలకు ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రముఖ దాత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, మాగుంట సుధాకరరెడ్డి, ముత్తుముద్దుకృష్ణ మొదలియార్, మాగుంట పార్వతమ్మ, అలవల సత్యనారాయణ అండ్ బ్రదర్స్ తదితరులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపికనందజేస్తున్న వాకాటి నారాయణరెడ్డి, పక్కన రవిసన్నారెడ్డి

### నేత్రపర్వంగా చెంగాళమ్మ తెప్పోత్సవం... భక్తులతో పోటెత్తిన కాళంగినది

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో వెలసియున్న శ్రీచెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి కాళంగినదిలో తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. అమ్మణ్ణి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. ఆలయకమిటీ అధ్యక్షుడు ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి పల్లకిలో అమ్మవారిని భక్తుల వద్దకు తీసుకువచ్చాడు. నది వద్ద భక్తుల అమ్మణ్ణి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. మూల విరాట్టు అమ్మణ్ణి ముత్యాల చీర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వేనాటి రామచంద్రారెడ్డి, శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి, బద్దెపూడి సునీల్‌రెడ్డి, కొల్లపూడి నరసారెడ్డి, వేనాటి సురేష్‌రెడ్డి వ్యవహరించారు.

PDF Compressor Free Version



# గమనిక:

## గత వారం "లాయర్" వారపత్రికలో ప్రచురించబడిన క్రింది ప్రకటనలోని "గునపాటి గార్డెన్స్" కొన్ని సాంకేతిక కారణాలవల్ల రద్దు చేయడమైనది.

శ్రీ గునపాటి శ్రీధర్‌రెడ్డి గారి సారధ్యంలో...


నెల్లూరు కోనసీమగా ప్రసిద్ధిగాంచిన నారాయణరెడ్డిపేటలో ఆహ్లాదకరంగా రూపొందించబడిన మా తొలి వెంచర్ 'గునపాటి లే అవుట్'ని నెల్లూరీయుల ఆదరాభిమానాలతో విజయవంతంగా పూర్తి చేసుకుని... నేడు మా రెండవ వెంచర్

# గునపాటి గార్డెన్స్

నారాయణరెడ్డిపేట, నెల్లూరు.

అందమైన వాతావరణంలో, అందుబాటు ధరలతో అందిస్తున్నాము.












- నెల్లూరు, నారాయణరెడ్డిపేట మెయిన్‌రోడ్డును ఆనుకుని సువిశాల ప్రాంగణంలో గునపాటి గార్డెన్స్ రూపకల్పన జరుగుతున్నది
- నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి కేవలం 10నిమిషాల ప్రయాణం
- ప్లాట్ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే స్వంత ఇల్లు కట్టుకునేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించబడుతున్నవి
- సువిశాలమైన రోడ్లు • పక్కా వాస్తు • మంచినీటి వసతి
- డ్రైనేజీ సౌకర్యం • విద్యుత్ సదుపాయం • 24గంటలు రవాణ

చుట్టూ ప్రహరీతో మొట్టమొదటిసారి "గేటెట్ కమ్యూనిటీ"గా కట్టుదిట్టమైన భద్రతతో నెల్లూరులో ఏర్పడుతున్న అతిపెద్ద లే అవుట్ "గునపాటి గార్డెన్స్"

# గునపాటి గార్డెన్స్

15/465, వెంకట్రామాపురం, నెల్లూరు.
ఫోన్: 0861 - 2340066.
సెల్: 94914 51115
98666 82883
99898 61136

## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

చేపట్టిన పనులను క్రమపద్ధ పూర్తిచేస్తారు. నరాలు ఎముకల సంబంధమైన స్వల్ప బాధలుంటాయి. ప్రభుత్వ పరంగా అనుమతులు, బ్యాంకు ఋణాలు లభిస్తాయి. స్థిరాస్తుల కొనుగోలు, వ్యాపార వ్యవహారాలలో సంప్రదింపులుంటాయి. ఆదాయము వృద్ధి చెందుతుంది. అప్పులు, దూరబంధువులను కలుసుకొనడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.

## వృషభం
కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర1, 2పాదాలు

సమాజ, దైవ కార్యక్రమాలలో పాల్గొని ప్రాధాన్యత పెంచుకుంటారు. అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. ప్రముఖులను కలుసుకొంటారు. ఆర్థికంగా బాగుండి రావలసిన బాకీలు లభిస్తాయి. వృత్తివ్యాపారాలలో అభివృద్ధి వుండి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ పరంగా పనులు సానుకూలము కాగలవు. పెద్దల ఆరోగ్యం గూర్చిన ఆందోళన ఉంటుంది.

## మిథునం
మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

స్థిరాస్తుల లావాదేవీలు నిర్ణయం కాగలవు. నిర్మాణాలు, రిపేర్లు నిదానంగా సాగుతాయి. కుటుంబ వ్యక్తులకు ఆర్థిక ప్రణాళిక అవసరం. వ్యాపార వర్గాలకు ఆదాయం సరిగా ఉండదు. వృత్తిపరంగా ఆటంకాలుంటాయి కాని అధిగమించి సాగుతారు. వ్యాపార వర్గాలకు ఆదాయం సరిగా ఉండదు. వృత్తి పరంగా ఆటంకాలుంటాయి కాని అధిగమించి సాగుతారు.

## కర్కాటకం
పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

గృహ మార్పులు, వస్తు వాహన రిపేర్లుంటాయి. ఉద్యోగార్ధులకు ఇంటర్వ్యూ అవకాశాలు దొరుకుతాయి. ట్రాన్స్‌పోర్టు, ఐరన్, సిమెంట్, గ్రానైట్, స్పేర్‌పార్ట్ వ్యాపారులు ఆదాయ రీత్యా బలపడగలరు. వృత్తి వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. త్వరలో ఏర్పడే అవసరాలు, ఖర్చులకై ఆర్థికంగా జాగ్రత్తపడాలి. స్థిరాస్తుల పై ఆదాయం లభిస్తుంది.

## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

రావలసిన బాకీల ఫైళ్ళు కదులుతాయి. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. సన్నిహితంగా ఉండేవారి వల్ల సమస్యలు రావచ్చు కాబట్టి జాగ్రత్తపడాలి. ఆర్థిక లావాదేవీలు జాగ్రత్తగా నడపండి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ పరంగా అనుమతులు, ఋణాలు మంజూరు కాగలవు. వ్యవహారాలలో మాట విలువ, గుర్తింపు గౌరవాలు బాగుంటాయి.

## కన్య
ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వ్యాపారవర్గాలకు ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. ఈ రాశి వారికి ఆదాయం, ఖర్చు సరిసమానంగా ఉంటుంది. చేపట్టిన పనులందు ఆటంకాలు కలిగి చికాకుగా ఉంటుంది. స్థిరాస్తుల లావాదేవీల విషయంలో జాగ్రత్త అవసరం. ఇంట్లో వ్యక్తులకు ఆరోగ్యం సరిగా ఉండదు. వృత్తి పరంగా గుర్తింపు గౌరవాలుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలలో ఇంటర్వ్యూ అవకాశాలుంటాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

తేది. 07.6.2013 నుండి
తేది. 13.6.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు, వృషభంలో రవి కుజాలు, మిథునంలో గురు బుధ శుక్రులు, తులలో శని రాహువులు, వృషభ మిథున కర్కాటక రాశులందు చంద్రుడు సంచరిస్తారు.

**పంచాంగము :**
గురుమౌఢ్యమి జరుగుచున్నది
ముహూర్తములు లేవు.

**వైశాఖమాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 07 | శుక్ర | చతుర్దశి | సా॥గం.6.06వ॥ |
| తేది. 08 | శని | అమావాస్య | రా॥ గం.7.50వ॥ |

**జ్యేష్ఠమాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 09 | ఆది | పాడ్యమి | రా॥ గం.9.46వ॥ |
| తేది. 10 | సోమ | విదియ | రా॥ గం.11.50వ॥ |
| తేది. 11 | మంగళ | తదియ | రా॥ గం. 1.48వ॥ |
| తేది. 12 | బుధ | చతుర్థి | రా॥గం.3.27వ॥ |
| తేది. 13 | గురు | పంచమి | రా॥గం. 4.50వ॥ |

## తుల
చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

అనుకున్న పనులు సరిగా సాగక ఆందోళన ఉంటుంది. పారిశ్రామిక రంగాల యాజమాన్యాలు వర్కర్లతో, ప్రభుత్వంతో ఇబ్బందులు పడతాయి. ఆర్థిక ఇబ్బందులుంటాయి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. వృత్తి పరంగా గుర్తింపుంటుంది. బంధువర్గం వల్ల కొంత ఇబ్బందులు పడతారు. ఉద్యోగ బాధ్యతలు పెరగడం, స్థానమార్పు ఉంటుంది.

## వృశ్చికం
విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కాంట్రాక్టర్లకు, పరిశ్రమల యజమానులకు వర్కర్లతో సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్ప పెరుగుదలతో ఆదాయముంటుంది. ఆర్థిక ఇబ్బందులు పడకుండా ముందుజాగ్రత్తలు వహించండి. క్రొత్త వ్యక్తుల విషయంలో జాగ్రత్తపడాలి. అప్పులు, హామీలివ్వడం చేయకండి. స్థాన మార్పులుంటాయి. వస్తు వాహన గృహ రిపేర్లుండును. షేర్లు, పెట్టుబడులపై స్వల్పరాబడి కలదు.

## ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

వృత్తిపరంగా గుర్తింపు లభిస్తుంది. వాణిజ్య రంగంలో ఆదాయం పెరుగుతుంది. అధికారులతో ఉద్యోగులకు సత్సంబంధాలు ఏర్పడటం, స్థానమార్పుకు అవకాశాలుంటాయి. నూతన పెట్టుబడులు, నూతన వ్యాపారాలకు అవకాశాలు దొరుకుతాయి. చేపట్టిన పనులు పట్టుదలతో నెరవేర్చుకొంటారు. ప్రభుత్వం నుండి వ్యాపార, నిర్మాణాలకు ఋణాలు దొరుకుతాయి.

## మకరం
ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వృత్తిపరంగా గుర్తింపు లభిస్తుంది. వాణిజ్య రంగంలో ఆదాయం పెరుగుతుంది. అధికారులతో ఉద్యోగులకు సత్సంబంధాలు ఏర్పడటం, స్థానమార్పుకు అవకాశాలుంటాయి. నూతన పెట్టుబడులు, నూతన వ్యాపారాలకు అవకాశాలు దొరుకుతాయి. చేపట్టిన పనులు పట్టుదలతో నెరవేర్చుకొంటారు. అనుకోని ఆదాయం, స్థిరాస్తులపైన లాభాలుంటాయి.

## కుంభం
ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

స్థిరాస్తులపైన, షేర్ల యందు ఆదాయం పెరుగుతుంది. కాంట్రాక్టర్లకు, పారిశ్రామిక యజమానులకు వర్కర్లతో ప్రభుత్వ పాలకులతో సమస్యలుంటాయి. భాగస్వామిక వ్యాపారాలు, సొంత వ్యాపారాలలో స్వల్పంగా ఆదాయం పెరుగుతుంది. అయితే అవసరాలకు డబ్బు సర్దుబాటు అగును. చేపట్టిన పనులకు ప్రతిబంధకాలుంటాయి. కావున జాగ్రత్త అవసరం.

## మీనం
పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

చెల్లింపులు పూర్తి చేయడం, రావలసిన బాకీలందు హామీలు పొందుతారు. వ్యాపారవృద్ధికి చేపట్టిన పథకాలు మంచి ఫలితాలనందిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు చేసే వారికి ఇంటర్వ్యూ అవకాశాలు దొరుకుతాయి. ఉద్యోగులకు పనిభారం అదనంగా ఉండటం, స్థానమార్పులుండటం, సహచరులు, పబ్లిక్‌తో కొద్ది సమస్యలుంటాయి.

# కానిస్టేబుల్ నిజాయితీ

సందు దొరికితే నొక్కేసే ఈరోజుల్లో, అందులోను పోలీసుల్లోనూ నిజాయితీ పరులున్నారంటే చెప్పుకోదగ్గ విషయమే కాని అది అక్షరాల నిజం. దొరికిన డబ్బును బాధితుడికి సమాచారమిచ్చి ఆ డబ్బును అందించాడు.

వివరాల్లోకి వెళఇతే నెల్లూరు నగరంలోని పొదలకూరురోడ్డు డైకస్ రోడ్డుకు చెందిన తురిమెళ్ల రోశయ్య అనే వ్యక్తి బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన బంధువులకు 56వేల రూపాయలు అప్పు ఇవ్వాలి. ఆమొత్తాన్ని చెల్లించేందుకు ఆదివారం ఉదయం రోశయ్య, భార్య బిడ్డలతో కలసి బుచ్చికి వెళ్ళేందుకు ఆటోలో పియస్ఆర్ బస్టాండుకు చేరుకున్నాడు. అక్కడ బుచ్చి బస్సు లేకపోవడంతో బాత్‌రూం వెళ్ళేందుకు బస్టాండులోని మూత్రశాలకు వెళ్ళాడు. తనచేతిలోని డబ్బు ఉన్న చిన్న హ్యాండ్‌బ్యాగ్‌ను గోడపై పెట్టాడు. అప్పుడే బుచ్చివైపు వెళ్ళే బస్సు రావడంతో పిల్లలు బస్సు వచ్చిందని కేకలువేసారు. దీంతో రోశయ్య హడావుడిగా బయటకు రావడంతో డబ్బువున్న బ్యాగును అక్కడే వదిలేసి వచ్చేసాడు. భార్యబిడ్డలను బస్సు ఎక్కించాడు. అంతలో ఆ బ్యాగ్ ఎక్కడమరిచిపోయాడో గుర్తుకు రాలేదు.

ఇంట్లో మర్చిపోయానా, ఆటోలోన ఎక్కడని బాధపడుతుండగా ఎస్ఆర్‌పురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే వెంకటరామిరెడ్డి(పిసీ-2318) ఎస్ఆర్ పురంకు వెళ్ళేందుకు బస్టాండుకు వచ్చి ఆ మూత్రశాల వద్ద కనపడిన బ్యాగుతో పాటు అడ్రస్ ప్రూఫ్ ఉండడంతో అందులో ఉన్న సెల్‌ఫోన్ నెంబరు ఆధారంగా రోశయ్యకు ఫోన్‌చేసి విచారణచేసి నగదుబ్యాగు విషయం తెలియజేసాడు.

మరో నలుగురు ప్రయాణీకులను సాక్షులుగా చేసి వారి వద్ద ఒక పత్రము రాయించుకొని పోగొట్టుకున్న నగదును బాధితుడు రోశయ్యకు అందించాడు. దీంతో వారి సంతోషానికి అవధులులేవు నగదు ఇచ్చినందుకు కానిస్టేబుల్‌కు వెయ్యి రూపాయలు బహుమతిగా ఇవ్వబోగా సున్నితంగా తిరస్కరించి నిజాయితీని చాటుకున్నాడు కానిస్టేబుల్ వెంకటరామిరెడ్డి.

# కారే... కాలరాసింది

విధి బలీయమైంది. విధిరాత నుంచి ఎవరూ తప్పించుకోలేరు. అతను కన్న కలలన్నీ కన్నీరైనాయి. తన ఆశలకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకున్నాడు. తన కుటుంబంతో కలసి సొంతింట్లో అడుగుపెట్టేందుకు ఉవ్విళ్ళూరాడు. కాని ఆశలు నెరవేరలేదు. అనుకోని ప్రమాదంలో ప్రాణాలు విడిచాడు. కుటుంబసభ్యులకు విషాదాన్ని మిగిల్చాడు. వివరాల్లోకి వెళితే నెల్లూరు ఎల్ఐసీ డివిజన్ కార్యాలయంలో విజయ్‌కుమార్(43) అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను ఇటీవల నవాబుపేట జాతీయరహదారి అండర్‌బ్రిడ్జి ప్రక్కన కొత్తగా ఇల్లును నిర్మించుకున్నాడు. ఈ నెల 1వ తేదీ మధ్యాహ్నం బాడుగఇంటి నుంచి అతను నిర్మించుకున్న సొంత ఇంట్లోకి మారేందుకు సామానులను తరలిస్తున్నాడు ఈక్రమంలో కొత్త ఇంటి వద్ద ఏర్పాటుచేసుకున్న ర్యాంపుపై తన కారును నిలిపి హ్యాండ్ బ్రేక్ వేశాడు. కారు వెనక డిక్కీలో ఉన్న సామానులను దించుతుండగా హ్యాండ్ బ్రేక్ ఫెయిలై కారు వెనక్కి వచ్చింది. దీన్ని గమనించిన విజయకుమార్ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా కారు చక్రాలు అతనిపై దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అతనికి భార్య సుహాసిని, కొడుకు ఉన్నారు. ప్రమాదం జరిగే సమయంలో భార్య, కొడుకు ఇతర కుటుంబసభ్యులు అందరూ అక్కడే వున్నారు. ఈ ప్రమాదంతో అందరూ షాక్‌కు గురయ్యారు. మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అతని సొంతింటి కల కలగానే మిగిలింది. విధి బలీయమైంది.





# పెళ్ళి సంబంధాలు

## వధువు కావలెను

1. 1985 ఆగష్టు 3 జననం. ఎత్తు 5'71/2". చదువు యం.యస్(అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్. ఉద్యోగం అసోసియేట్ ఇన్‌ఫ్రాక్చర్ ఇంజనీర్(హెచ్.పి.కంపెనీ). చెన్నై. జీతం నెలకు 30,000/-. ఆస్తివాటా 15కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం అత్తిపట్టు. ప్రస్తుతనివాసం మద్రాసు.
2. 1983 ఏప్రిల్ 17 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ(ఇఇఇ). ఉద్యోగం టాటా మోటార్స్ టాటా టెక్నాలజీస్. సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, పూనా. జీతం నెలకు 60,000/-. ఆస్తి విలువ 7కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా. ప్రస్తుతనివాసం విశాఖజిల్లా.
3. 1985 జూన్ 9 జననం. ఎత్తు 5'8". చదువు యం.సి.ఏ. వ్యాపారం. మయూరి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డర్స్(బెంగుళూరు). ఆస్తివిలువ 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు.
4. 1987 నవంబరు 12 జననం. ఎత్తు 15'9". చదువు బి.టెక్(కంప్యూటర్స్) యం.టెక్(ఐఐటి)ఢిల్లీ. ఉద్యోగం సిట్రిక్స్ ఇండియా ప్రైలిమిటెడ్ జీతం నెలకు 1,25,000/-. ఆస్తివిలువ 5కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు
5. 1984 మార్చి 16 జననం. ఎత్తు 5'6". చదువు బి.టెక్(మెకానికల్). ఉద్యోగం సీనియర్ ఇన్‌స్పెక్షన్ ఇంజనీర్(హెచ్.పి.సి.యల్) విశాఖపట్నం. జీతం నెలకు 80,000/-. స్వస్థలం తూర్పు గోదావరిజిల్లా. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివిలువ 3కోట్లు.

## వరుడు కావలెను



6. 1983 జూన్ 27 జననం. ఎత్తు 5'5". ప్రోగ్రామర్. అబలిస్ట్‌శాప్. హైదరాబాద్. జీతం నెలకు 1,35,000/-. ఆస్థివాటా 1కోటి. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరు జిల్లా ప్రస్తుతనివాసం హైదరాబాద్.
7. 1991 ఆగష్టు 6 జననం. ఎత్తు 5'31/2". చదువు బి.టెక్(ఐ.టి). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంపెనీ, టీసియస్ . జీతం నెలకు 30,000/-. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తి విలువ 1కోటి. స్వస్థలం గుంటూరుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
8. 1984 ఆగష్టు 22 జననం. ఎత్తు 5వ6". చదువు బి.టెక్. ఉద్యోగం సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఉద్యోగం ఐ.బి.యం. హైదరాబాద్. ఆస్థివాటా 11/2కోటి. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1988 మార్చి 27 జననం. ఎత్తు 5'6". చదువు బి.టెక్(ఐ.టి). ఉద్యోగం ఇన్‌ఫోసిస్, హైదరాబాద్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివాటా 4కోట్లు. స్వస్థలం హైదరాబాద్.
10. 1988 జూలై 28 జననం. ఎత్తు 5'3". చదువు బి.డి.యస్. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయ కుటుంబం ఆస్తివిలువ 1కోటి. స్వస్థలంనెల్లూరుజిల్లా.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4. 98480 34522 94406 39460. పోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.


PDF Compressor Free Version

PDF Compressor Free Version



## ముగిసిన జూదంలో...
# మునిగిందెందరో...

**జూదం... మహాభారతం నుండి కూడా మనకు వారసత్వంగా వస్తున్నదే! జూదం ఆడిన పాపానికి ధర్మరాజు అంతటివాడు అడవుల పాలయ్యాడు. అది కూడా ఒక్కడే పోయాడా... రాజ్యాన్ని వదిలి తమ్ముళ్లతో సహా వనవాసానికి పోవాల్సివచ్చింది. పాంచాలిని కౌరవులకు అప్పగించాల్సివచ్చింది. జూదం ఎంత ప్రమాదకరమో మహాభారత కాలం నుండే వింటున్నాం. కాని మనం మహాభారతం నుండి అది తెలుసుకోం...**

ఈ జూదం వారసత్వంగా కొనసాగుతూనే వుంది. పేకాట, లాటరీలు, కోళ్లపందేలు, ఎడ్లపందేలు, బైక్‌రేసులు... ఇలా ఎన్ని రూపాలలో జూదం నిరంతరాయంగా కొనసాగుతుంది. అయితే వీటన్నింటిని పక్కకు తోసేసి క్రికెట్ క్రీడ ఇప్పుడు ప్రపంచంలోనే పెద్దజూదంగా, ఖరీదైన జూదంగా మారింది. ఐపిఎల్ సంస్కృతి మొదలయ్యాక క్రికెట్ క్రీడ స్వరూపమే మారిపోయింది. ఐపిఎల్ మ్యాచ్‌లు జరుగుతుండగానే కొందరు క్రికెటర్లు స్పాట్‌ఫిక్సింగ్‌లో అరెస్ట్ కావడం చూసాం. ఆటను, ఆత్మాభిమానాన్ని డబ్బులకు అమ్ముకునే ఇలాంటి నీచులను ఏం చేసినా పాపం లేదు. ఈ స్పాట్‌ఫిక్సింగ్ ఫిక్సింగ్‌ల గురించి తెలియక దేశవ్యాప్తంగా చాలామంది అమాయకులు కొందరు, వేలకోట్ల రూపాయలలో పందేలు కాసి నిలువునా మునిగిపోయారు.

మన నెల్లూరుజిల్లాలో సైతం ఐపిఎల్ పందేలు జోరుగా సాగాయి. కోట్ల రూపాయల్లో పందేలు జరిగాయి. హోటళ్లలో, ప్రైవేట్ అతిథిగృహాలలో బుకీలు మకాంవేసి పందేల వ్యవహారం నడిపించారు. ఐపిఎల్ పందేల బుకింగ్‌లో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వున్నారని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి సంచలన ఆరోపణ చేసారు. ద్వితీయశ్రేణి రాజకీయనాయకులు సైతం క్రికెట్ బుకీలకు సహకరించి తమ వాటాలు తాము తీసుకున్నారనే ఆరోపణలున్నాయి.

ఐపిఎల్ పందేలపై పోలీసులు కూడా ఈసారి నిఘా ముమ్మరం చేసారు. లాడ్జిలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాటును అద్దెకు తీసుకున్న క్రికెట్ పందేలు నిర్వహిస్తున్న బుకీలను పోలీసులు అరెస్ట్‌చేయడం జరిగింది. అయితే పోలీసులు ఎంత నిఘావేసినా కాయాల్సిన పందేలు మాత్రం ఆగలేదు. కోట్ల రూపాయల పందేలు జరిగాయి. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్‌కు భారీ స్థాయిలో పందేలు కట్టారు. ఎక్కువశాతం మంది చెన్నై మీద పందేలు కట్టి దెబ్బతిన్నారు. మే26వ తేదీతో ఐపిఎల్ జూదం ముగిసింది. ఈ ఐపిఎల్‌ను నిషేధించకపోతే చాలామంది జీవితాలతో ఇది ఆడుకోవడం ఖాయం. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైంది. ఇక రెండు వారాల పాటు పందేలరాయుళ్ళకు పండుగే పండుగ!



**కావలి నియోజకవర్గంలో రాజకీయాల కతీతంగా తనకంటూ బలమైన ముద్రవేసుకున్న నాయకుడు వంటేరు వేణుగోపాలరెడ్డి. రాజకీయాల్లో కొచ్చి ఆయన సొంత ధనాన్ని పోగొట్టుకున్నా, ప్రజాభిమానాన్ని మాత్రం పొందగలిగాడు.**

# వంటేరు ఏ గూటికి?

1994లో ఎన్టీఆర్ ఆశీస్సులతో రాజకీయ అరంగేట్రం చేసిన వంటేరు, ఆ ఏడాది జరిగిన ఎన్నికలలో కావలి నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప తేడాతో ఓడిపోయాడు. అయినా లెక్కచేయక తెలుగుదేశంలోనే కొనసాగుతూ 1999 ఎన్నికలలో తిరిగి అదే కావలి నుండి పోటీ చేసి ఘనవిజయం సాధించాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన బాగానే కష్ట పడ్డాడు. అయితే చెప్పుడు మాటలు విని 2004ఎన్నికలలో చంద్రబాబు కావలి సీటు ఆయనకు కాకుండా మాదాల జానకిరాంకు ఇచ్చాడు. దాని పర్యవసానంగా పార్టీ అక్కడ ఘోరంగా ఓడిపోయింది. తిరిగి 2009ఎన్నికలలోనూ, ఇటీవల జరిగిన ఉపఎన్నికలలోనూ తెలుగుదేశం అభ్యర్థిగా వంటేరు వేణుగోపాలరెడ్డే నిలబడాల్సి వచ్చింది. ఈ రెండుసార్లు కూడా ఓడిపోవడం, చేతి చమురు బాగానే వదలడం జరిగింది. పార్టీ కోసం ఇంతగా పోగొట్టుకున్నా పార్టీలో తనకు సరైన గౌరవం లేదనే మనస్తాపంతో ఆయన ఇటీవలే తెలుగుదేశాన్ని వదిలేసారు.

ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరకుండా తటస్థంగా వున్నారు. వైకాపాలో అన్ని నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసినట్లే. కాబట్టి ఆయన వైకాపాలోకి పోయినా లాభం లేదు. గతంలోనే ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రమ్మని ఆయనను ఆహ్వానించి వున్నారు. వంటేరు కాంగ్రెస్‌లోకి వస్తే ఎక్కడో ఒక చోట సీటు ఖాయం. ఈ దిశగా వంటేరు ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. అయితే వచ్చే ఎన్నికలలో తాను పోటీ చేయడం ఖాయమని వంటేరు ఘంటాపథంగా చెబుతున్నారు. దీనిని బట్టి ఆయన కాంగ్రెస్ వైపే మొగ్గు చూపొచ్చనేది రాజకీయ విశ్లేషకుల అంచనా!

## పంచాయితీ బాక్సింగ్‌కు...
# బ్యాలెట్ బాక్సులు

నెల్లూరుజిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం పంచాయితీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. జిల్లాలోనే బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరుగుతోంది. 940మంది సర్పంచ్ స్థానాలకు, 8906వార్డు సభ్యులకు బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తి కానుంది. సర్పంచులకు 16లక్షలు, వార్డుసభ్యులకు 16లక్షల చొప్పున మొత్తం 32లక్షల బ్యాలెట్ పేపర్లను సిద్ధంచేస్తున్నారు. పేర్లను ముద్రించకుండా కేవలం గుర్తులను మాత్రమే బ్యాలెట్టు పేపర్లలో ముద్రిస్తున్నారు. సర్పంచులకు 16గుర్తులు, వార్డుసభ్యులకు 16గుర్తులు ఉండేలా ముద్రిస్తున్నారు. హైదరాబాద్ నుంచి కొత్తగా 800బ్యాలెట్ బాక్సులను జిల్లాకు తెప్పించారు. పాత వాటితో కలిపి 4500బ్యాలెట్ బ్యాక్సులు సిద్ధం చేశారు. కావలి, గూడూరు, నెల్లూరు డివిజన్లలో ఎన్నికలు మూడుదఫాల్లో జరుగనున్నాయి. వీటికి సంబంధించి స్టేజ్-1, స్టేజ్-2 అధికారులు, సిబ్బంది దాదాపు 32వేల మంది అవసరం ఉంటుందని అధికారుల అంచనా. సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. త్వరలో వర్గాలవారీగా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. రెండువారాల్లోగా నోటిఫికేషన్ విడుదలకానుంది.


కాగా గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సెగ మొదలైంది. పంచాయితీ, వార్డుల రిజర్వేషన్‌కు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. జనరల్ అయితే ఎవరిని పెట్టాలి? రిజర్వ్‌డ్ కేటగిరిలో వస్తే ఎవరిని నిలబెట్టాలనేదానిపై గ్రామస్థాయిలో అన్నివర్గాల నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు.

# రైస్‌మిల్లులపై దాడులు

ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ నెల 2న రైసుమిల్లులపై దాడి చేసారు. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని మురళీకృష్ణ రైస్‌మిల్లు, ఏసి సుబ్బారెడ్డి కో-ఆపరేటివ్ సొసైటీ రైస్‌మిల్లులపై దాడిచేసి అక్రమంగా నిల్వచేసిన 333క్వింటాళ్ళ బియ్యాన్ని జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాలమేరకు అధికారులు సీజ్ చేశారు. పౌరసరఫరాలశాఖ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ జి.మల్లిఖార్జున, డిప్యూటీ తహాశీల్దార్లు వెంకటేశ్వర్లు, లాజరస్, సతీష్‌లు దాడుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.సి లక్ష్మీకాంతం విలేకరులతో మాట్లాడుతూ మిల్లర్లపై 6ఏ కేసులు నమోదు చేసామని, నిబంధనలకు తూట్లుపొడిచే మిల్లర్లపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.


అక్షరాలే ఆయుధంగా
నిజాలే సాధనంగా
మంచి కోసం పోరాడే
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
32వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.





కె. ధనుంజయరెడ్డి
చైర్మన్




కె. దీపక్‌రామ్‌రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006



హోటల్ డి.ఆర్. ఉత్తమ
దండాయుధపురం, నెల్లూరు.

# కల్యాణ వైభోగం...!



డా॥ మారంరెడ్డి వెంకటస్వామిరెడ్డి - అనురాధల కుమార్తె **సంయోజిత - నాగార్జునరెడ్డి** (పాపిరెడ్డిపాళెం వాస్తవ్యులు కోడూరు మురళీధర్‌రెడ్డి - మంజుశ్రీల కుమారుడు)ల వివాహం మే 30వ తేదీ నెల్లూరులోని ఎంఎస్ఆర్ కల్యాణ మండపం నందు జరిగింది. కొత్త దంపతులకు 'లాయర్' శుభాకాంక్షలు.



నాతా కృష్ణకుమార్ - శాంతిల కుమార్తె **వైష్ణవి - హరిప్రసాద్** (నాళం చినఈశ్వరయ్య - రాజేశ్వరిల కుమారుడు)ల పరిణయం మే 31వ తేదీ నెల్లూరులోని ఎస్‌బిఎస్ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. నూతన జంటకు 'లాయర్' శుభాశీస్సులు.




ఇసనాక రమేష్‌కుమార్‌రెడ్డి - రాధికల కుమార్తె **మిథిల - సురేష్** (శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తమ్ముడు బొజ్జల హరినాథ్‌రెడ్డి కుమారుడు)ల కల్యాణం మే 31వ తేదీ నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.



బెంగుళూరులోని అభయ షెల్టర్స్ ప్రై లిమిటెడ్ అధినేత దాసరి రవికుమార్‌రెడ్డి బావమరిది (వింజమూరు వాస్తవ్యులు లేట్ మిడదాల చంద్రశేఖర్‌రెడ్డి - భవానిల కుమారుడు) **రాజమోహాన్‌రెడ్డి - భాగ్యలక్ష్మి**ల పెళ్ళి మే29వ తేదీ వింజమూరులోని వివర్ ఫంక్షన్‌ప్లాజా నందు జరిగింది. కొత్త దంపతులకు 'లాయర్' శుభదీవెనలు.


స్థాపితము: 1997



# డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఉమెన్స్ అకాడమి

(మహిళల డిగ్రీ కళాశాల, శ్రీ విక్రమ సింహపురి యూనివర్శిటీకి అనుబంధము) ఇంగ్లీష్ మీడియం మాత్రమే

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ప్రాంగణము, దర్గామిట్ట, నెల్లూరు - 524003. ఫోన్: 0861 - 2326461, సెల్: 9492200461, 9052171442.

## అత్యుత్తమం

- ప్రత్యేకంగా మహిళల కోసమే ఏర్పాటు చేయబడిన ప్రైవేట్ కళాశాల.
- మహిళల విద్యాభ్యాసానికి ఎన్నదగిన కళాశాల.
- మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందగలిగే అవకాశం.
- మహిళా విద్యార్థులకు అత్యంత భద్రతకలిగిన ప్రాంగణం.
- వివిధ పరిశ్రమలకు కావలసిన సాంకేతిక మరియు నైపుణ్యాలలో శిక్షణ.
- జె.కె.సి వారి కాంపస్ ప్లేస్‌మెంట్(సిపిఎం)లో శిక్షణ.
- మహిళా విద్యార్థులలో దాగిన నైపుణ్యాన్ని పూర్తిస్థాయిలో వెలికి తీయగలిగిన సంస్థ.
- నాయకత్వ లక్షణాలను పెంపొందించగలిగే "రోటరాక్ట్ క్లబ్".
- Eplus Club సదుపాయము.
- విద్యార్థినులకు ఉపకార వేతనములు.
- కాలుష్యరహిత ఆహ్లాదకరమైన ప్రాంగణము.

అడ్మిషన్లు జరుగుచున్నవి.
ముందుగా రండి...
మొదటి శ్రేణిలో నిలవండి.

శ్రీ కస్తూరిదేవి విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థాపించబడి గత 15 సంవత్సరములుగా అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న
**మహిళా డిగ్రీ కళాశాల**

## కోర్సులు

**B.Sc.,**

1. మ్యాథమేటిక్స్ - స్టాటిస్టిక్స్ - కంప్యూటర్ సైన్స్
2. బయోటెక్నాలజీ - కెమిస్ట్రీ - కంప్యూటర్ అప్లికేషన్స్
3. మైక్రో బయాలజీ - జువాలజీ - కెమిస్ట్రీ
4. బయోటెక్నాలజీ - జువాలజీ - కెమిస్ట్రీ
5. మైక్రోబయాలజీ - బయోకెమిస్ట్రీ - కెమిస్ట్రీ

మరియు

6. B.Com., (కంప్యూటర్ అప్లికేషన్స్)

పరిపూర్ణ విద్యావికాసం
సంపూర్ణ అక్షర సమాజం
డా॥ గోపాలరెడ్డి గారి ఆశయం.

## 2012 - 13 RESULTS

3rd Year out of 33 we got 20 Distinctions.
2nd Year out of 30 we got 18 Distinctions.
1st Year out of 30 we got 20 Distinctions.

3rd Bcom 100% Pass.

1st Bcom 100% Pass.

Overall Pass Percentage 90%

3rd Year pass percentage 91%
Bcom - 100%
Bsc - 85%

2nd year pass percentage 83%
Bcom - 81%
Bsc - 86%

1st year pass percentage 94%
Bcom - 100%
Bsc - 95%
Bsc(Bio-Technology) - 90%

100% Marks:-

| | | | |
|---|---|---|---|
| Maths I | - 4 | Maths II | - 7 |
| Maths III | - 4 | Maths IV | - 3 |
| Stat I | - 2 | | |

జె.వి.రెడ్డి
సెక్రటరీ మరియు కరస్పాండెంట్

మీ కలలకు సాకారం - శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ప్రాంగణంలో శ్రీకారం.

PDF Compressor Free Version



# గూడూరు డివిజన్ వార్తలు

## అభివృద్ధి పథంలో గూడూరు

### మున్సిపల్ కమీషనర్ సుశీలమ్మ

గూడూరు తొలి మహిళ మున్సిపల్ కమీషనర్‌గా సంవత్సరం రెండు నెలలు పూర్తి చేసుకొన్న మున్సిపల్ కమీషనర్ జి.సుశీలమ్మ "లాయర్"తో మాట్లాడుతూ తను గూడూరుకు వచ్చిన అతి తక్కువ వ్యవధిలోనే గూడూరు పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. గూడూరు పట్టణంలో కాలువలు మీద వున్న ఆక్రమణలు మాళవ్యానగర్, అండర్‌బ్రిడ్జి, నరసింహరావు పేట, బనిగిసాహెబ్‌పేట, కోనేటిమిట్ట మరియు ఎండోమెంటు ఆక్రమణలు, సివిసి పార్కు దగ్గర వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర వున్న కోనేరు ఆక్రమణలు తీసివేసినట్లు "లాయర్"కు తెలిపారు. పారిశుద్ధ్యం పరిచయ కార్యక్రమం పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.

గూడూరు పట్టణంలో కండలేరు నీరు వచ్చిన తరువాత రెండువందల రూపాయల వాటర్‌ట్యాప్ 3548కనెక్షన్లు పేద ప్రజలకు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా పట్టణంలో చాలా ఇవ్వవలసి వున్నదని అన్నారు. త్వరలో రిటైర్డ్ అయిన వారిని పెట్టుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ స్టాఫ్ అందరూ వారి సహకారాన్ని అందించినట్లయితే ఇంకా గూడూరు పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఆమె "లాయర్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.



## కల్యాణ వైభవం...!



గూడూరు మాళవ్యానగర్ వాస్తవ్యులు అట్ల శీనయ్య యాదవ్ - గీతాదేవిల కుమార్తె దీప్తి - శ్యాంకిరణ్ యాదవ్‌ల వివాహం మే 30వతేదీ గోగినేనిపురం (కామాక్షినగర్) గూడూరు శ్రీ ముత్తుమారి అమ్మన్ ఏ.సి. కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

## ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి



శిక్షణపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాదరావు.

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని గూడూరు శాసనసభ్యుడు బల్లి దుర్గాప్రసాదరావు అన్నారు. స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గతనెల రోజులుగా భాస్కర్‌రెడ్డి మెమోరియల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హాకీ శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇప్పటికే గూడూరు ప్రాంతం నుంచి హాకీలో జాతీయస్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. అనంతరం దాత రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా స్పోర్ట్సు అథారిటీ సౌజన్యంతో శిక్షణపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజులు, గోపాల్, సుబ్రహ్మణ్యం, కరీముల్లా, రూపేష్ పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి ఉత్సవాలు

గూడూరు పట్టణంలోని కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఆదివారం ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, హోమం, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా వాటంబేడు శివకుమార్, వాటంబేడు హరికుమార్, చేశెట్టి సీతారామయ్య, సావిత్రమ్మ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి



గూడూరు డివిజన్‌లోని పలు మండలాల నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్‌కలెక్టర్ నివాస్‌కు బాధితులు అర్జీలను సమర్పించారు. పట్టణానికి చెందిన వెంకటేశ్వరస్వామి భక్తభజన బృందం వద్ద కళాకారులు తమకు ఫించన్లు అందడంలేదని మూడేళ్లుగా అధికారులు చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని వాపోయారు. గాంధీనగర్‌లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. వివిధ మండలాల నుంచి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు.

## నిబంధనలతిక్రమిస్తే కఠిన చర్యలు

గూడూరు పట్టణంలో నిబంధనలు అతిక్రమించి ఆటోలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఒకటవ పట్టణ ఎస్ఐ షరీఫ్ అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఆటోలకు సోమవారం జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుని వేగంగా ఆటోలను నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. లౌడ్‌స్పీకర్ ఏర్పాటు చేసుకుని మితిమీరిన వేగంతో వెళ్తుండడంతో వెనుకవచ్చే వాహనాల హారన్లు వినిపించక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

అలాగే ఆటోలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని అన్నారు.

చిల్లకూరు తహశీల్దార్‌గా

## సురేంద్రనాథ్

చిల్లకూరు తహశీల్దార్‌గా సురేంద్రనాథ్ ఈనెల4వ తేదీన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఉమాదేవిని కలువాయి తహశీల్దార్‌గా బదిలీచేశారు. కోనేరు రంగారావు కమిటీలో బాధ్యతలు నిర్వహిస్తున్న సురేంద్రనాథ్‌ను చిల్లకూరు తహశీల్దార్‌గా బదిలీచేయడం జరిగింది. చిల్లకూరు మండలంలో భూసమస్యలెన్నో ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడ సీలింగ్‌లాండ్స్, సిలికామైన్ సమస్యలెక్కువ. కృష్ణపట్నంపోర్ట్, తాజాగా దుగరాజ పట్నంపోర్టుతో భూవివాదాలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.

## జనసంఘ్‌నేత కన్నుమూశారు

బీజేపీ సీనియర్‌నేత, జిల్లాలో జనసంఘ్ వ్యవస్థాపకులు, ఆర్‌యస్‌యస్ కార్యకర్తయైన దువ్వూరు సుధాకర్‌రెడ్డి ఈనెల 4వ తేదీన మరణించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని అపోలో హాస్పిటల్‌ల్లో చికిత్స పొందుతూ మరణించారు. బీజేపీ సీనియర్ నాయకులు యం.వెంకయ్యానాయుడు, అన్నదాత మాధవరావు, వైసీ రంగారెడ్డిలకు ఆయన అత్యంత సన్నిహితుడు ఆయన మృతిపట్ల బీజేపీ అగ్ర నాయకులు యం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర నాయకులు కిషన్‌రెడ్డి, బంగారు లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌రెడ్డి కర్నాటి ఆంజనేయరెడ్డి కాకు విజయలక్ష్మి, పి. సురేంద్రరెడ్డి తమ సంతాపం వెలిబుచ్చారు.

లాయర్ వారపత్రికకు 32వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
VISWABHARATHI E.M. HIGH SCHOOL
Near Sangam Hall, Balaji Nagar, Gudur.
Cell: 9490246598
100% S.S.C. RESULTS
COACHING FOR L.K.G. TO X CLASS

లాయర్ జాతీయ వారపత్రికకు 32వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ జి.వి.యస్. శంకరయ్య మెమోరియల్ హైస్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
మాళవ్యనగర్, గూడూరు. ఫోన్. 253761. 94414 90885.
9.8 / 10 TOWN TOPPER
స్థాపించిన నాటి నుంచే అత్యధిక ఉత్తీర్ణతా శాతంతో పాటు, అత్యధిక మార్కులు సాధిస్తూ 2013 మార్చి ఫలితాలను కూడా మీ ముందు తీసుకొని రావటానికి సంతోషిస్తున్నాము. అద్భుత ఫలితాలను సాధించిన మా విద్యాకుసుమాలకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు అభినందనలు.
E.Anusha, P.Sai Lalithya 9.7/10, G.Sai Sree 9.7/10, K.Jagadish 9.7/10, G.Leelavathi 9.7/10
గూడూరు పట్టణములో అత్యధికంగా 51 మందితో 9 నుండి 10 జిపిఏ గ్రేడులతో ముందుకు దూసుకెళ్తున్న ఏకైక విద్యాసంస్థ.
10.06.2013 నుండి క్లాసులు ప్రారంభం
కరస్పాండెంట్ శ్రీమతి జి.వి.విజయసుమ పవన్‌కుమార్

లాయర్ జాతీయ వారపత్రికకు 32వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ఏ ఒక్కరిద్దరికో అత్యుత్తమ గ్రేడులు కాదు
ఏ కొద్ది మందికో అత్యున్నత పాయింట్లు కాదు
అందరి విజయం లిటిల్ ఏంజెల్స్ లక్ష్యం
CBSE 2013 100% ఫస్ట్ క్లాస్
స్కూల్ టాపర్స్
1 NO. GPA 10
Sk.Rakheeb, K.Sruthi, P.Sai Prathyusha, V.V.K.Sai Sanitha, B.Srikanth, B.Sasanka
హాస్టల్ వసతి కలదు + అడ్మిషన్లు జరుగుచున్నవి
లిటిల్ ఏంజెల్స్
Afilliated to CBSE & Recog. by the Govt.of.A.P.
గూడూరు-నెల్లూరు జిల్లా. ఫోన్ : 251334. Cell : 99633 86342

లాయర్ వారపత్రికకు 32వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
విద్యను బోధిస్తూ... విలువలు కాపాడుతూ...
విజేతలను సృష్టిస్తూ... 36 సంవత్సరములుగా
అగ్రగామిగా నిలిచిన అత్యుత్తమ విద్యాసంస్థ...
సుజాత మెమోరియల్
శ్రీ వివేకానంద హైస్కూల్
మాళవ్యనగర్, గూడూరు. ఫోన్. 08624 - 252428.
సెల్. 9848611800, 9848511800
S.S.C. 2013 9.8
65 మందికి 65 పాస్
జి. శ్రీకాంత్, ఎస్.కె. రబ్బాని
ఉన్నత ఆశయాలు నిరంతరం... సమిష్టి కృషికి తార్కాణం...
ప్రతి సంవత్సరం అద్భుత ఫలితాలతో విజయ విహారం...
విద్యార్థుల అభివృద్ధికి ఇది నిదర్శనం...

PDF Compressor Free Version






Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**.